పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 79 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 20-6-2026 పేజీలు 12 వెల 5/-

కర్ణాటక ప్రయోజనాలను

## కాపాడుకుంటాం..

మేకెదాటుపై ప్రియాంక్ ఖర్గే



**బెంగళూరు: మీడియా టుడే**

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య వివాదానికి దారితీసిన మేకెదాటు ప్రాజెక్టుపై తమిళనాడు అసెంబ్లీలో శుక్రవారంనాడు కీలక తీర్మానం జరిగింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించింది. తమ రాష్ట్ర ప్రయోజనాలు తాము కాపాడుకుంటామని కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 'మా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం నా బాధ్యత. వాళ్ల రాష్ట్ర ప్రయోజనాల కోసం వాళ్లు (తమిళనాడు) తీర్మానం చేశారు. కోర్టు ఉత్తర్వు చాలా స్పష్టంగా ఉంది. సముద్రంలో కలిసి పోయే అదనపు జలాలను మాత్రమే మేము నిల్వ చేస్తాం. దానిని మా రాష్ట్ర ప్రజల అవసరాలు, ముఖ్యంగా బెంగళూరు అవసరాలు, స్థానిక జిల్లాల అవసరాల కోసం వినియోగిస్తాం. కోర్టు కూడా క్లియరెన్స్ ఇచ్చింది. ఎవరికీ అన్యాయం జరగకుండా మేము చూస్తాం' అని ఖర్గే తెలిపారు. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు కావేరీ నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి అధికార, విపక్ష పార్టీలు పూర్తి మద్దతు తెలిపాయి.

# 100 మంది అంబేడ్కర్లు రావాలి!

**దళిత, గిరిజన, బలహీన వర్గాల నుంచి దేశాన్ని ఏలే నాయకులు కావాలి**

**'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 19 మీడియా టుడే**

"సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకుని ఇవాళ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా మారిన ముగ్గురిని గవర్నర్‌కి పరిచయం చేశాను. నా సోషల్ వెల్ఫేర్ పిల్లలు దేశాన్ని ఏలే నాయకులు కావాలి. శాస్త్రవేత్తలు కావాలి. ఆనాడు ఒక్క అంబేడ్కర్ వస్తేనే ప్రపంచానికి దిక్సూచి అయ్యారు. తెలంగాణ దళిత, గిరిజన, బలహీన వర్గాల నుంచి 100 మంది అంబేడ్కర్లు రావాలి. ఆ శక్తి మీలో ఉంది" అని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మన తలరాతలు మారేది కేవలం తరగతి గదుల్లోనేనని, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమం కంటే విద్యే ముఖ్యమని నొక్కిచెప్పారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న 27.50 లక్షల మంది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. కిట్ల పంపిణీని గవర్నర్‌తో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో; వసతి గృహ విద్యార్థులకు 10; పాఠశాల విద్యార్థులకు ఏడు వస్తువులతో పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.50.73 కోట్లతో గవర్నర్ చేతుల మీదుగా వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. అందులో రూ.36.65 కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణానికి, క్రీడా మౌలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టగా.. రూ.14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియంలో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "మీ సోదరుడిగా, ముఖ్యమంత్రిగా మీ రేవంతన్న ఉన్నాడు. మీరు చదువుతారా, ఆటలు ఆడతారా.. మీకేం కావాలన్నా నిమిషాల్లో చేసి పెట్టే బాధ్యత నాది. ఉచిత బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్‌తోపాటు భవిష్యత్తులో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుంది" అని భరోసానిచ్చారు.



**విధ్వంసం నుంచి వికాసానికి..**

గత పదేళ్ల పాలనలో విద్యా శాఖ తీవ్ర విధ్వంసానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. "విధ్వంసమైన విద్యా శాఖను వికాసంవైపు నడిపించాలని నిర్ణయించాం. అందుకే, మేం అధికారంలోకి రాగానే బడ్జెట్‌లో ఏకంగా 8.5 శాతం నిధులను విద్యా శాఖకు కేటాయించాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు కేటాయించాం. దీనిని ప్రభుత్వం 'ఖర్చు'గా కాకుండా 'భవిష్యత్తు పెట్టుబడి'గా చూస్తోంది. ఐటీ, రెవెన్యూ, ఫైనాన్స్ వంటి పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఉన్నా.. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనే నమ్మకంతో విద్యా శాఖను నా వద్దే ఉంచుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నా. గత పదేళ్లుగా హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను పట్టించుకోలేదు. మేం రాగానే డైట్ చార్జీలను 40శాతం పెంచాం. 16 ఏళ్లుగా పెంచని కాస్మెటిక్ చార్జీలను ఏకంగా 200శాతం పెంచాం. అంతేనా.. ప్రతి నెలా ఒకటో తేదీనే వీటిని చెల్లించేలా కఠిన ఆదేశాలు జారీ చేశాం. కుల అసమానతలను తొలగించడమే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విడివిడిగా కాకుండా, అందరూ కలిసి చదువుకునేలా కార్పొరేట్ స్థాయిలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరంనాటికి రాష్ట్రవ్యాప్తంగా 119 స్కూళ్లను దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా అందుబాటులోకి తెస్తాం" అని వివరించారు.

**ప్రభుత్వ పాఠశాలంటే ఓ భావోద్వేగం**

ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువుకునే చోటో, ఉద్యోగం కోసం చేసే ప్రయత్నమో కాదని, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల భావోద్వేగ బంధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "తెలంగాణ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసమో, భాషా ప్రయుక్తంగానో ఏర్పడిన రాష్ట్రం కాదు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, ఎంతోమంది కన్నవారి కన్నీటి సాగరంలోంచి ఉద్భవించిన వేదిక. వారి ఆత్మ బలిదానాల వల్లే ఇవాళ మనం ఈ స్థానంలో ఉన్నాం" అంటూ సీఎం భావోద్వేగానికి లోనయ్యారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఒలింపిక్స్‌లో వెనకబడటం మన ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమన్న సీఎం.. పాలకుల లోపం వల్లే మన బిడ్డలు వెనుకబడ్డారని తప్పుబట్టారు. అందుకే పీపీపీ పద్ధతిలో 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, రాబోయే ఒలింపిక్స్‌లో తెలంగాణ బిడ్డలు గోల్డ్ మెడల్ సాధించడమే తన కల అని పునరుద్ఘాటించారు.

**ప్రభుత్వ స్కూళ్లలో 'నో అడ్మిషన్' బోర్డులు**

ఇంగ్లిష్ మీడియం విద్యను తమ పిల్లలకు అందించాలనే పేద తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు నర్సరీ నుంచి 12వ తరగతి (ఇంటర్) వరకు 'తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ'ని రూపొందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై బీజేపీ నిజనిర్ధారణ కమిటీ




బెంగళూరు: **మీడియా టుడే** కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొంతమంది బీజేపీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటం కమలనాథులను షాకింగ్‌కు గురిచేసింది. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు బీజేపీ అధిష్ఠానం ముగ్గురు సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని శుక్రవారంనాడు ఏర్పాటు చేసింది. ఎమ్మెల్సీ సీటీ రవి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మహేష్, హుబ్లి-ధార్వాడ్ సెంట్రల్ ఎమ్మెల్యే మహేష్ తెంగినకాయ్ ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఎన్డీయే అభ్యర్థుల ఓటమికి కారణమైన వారిని ఈ కమిటీ గుర్తించి జూన్ 25వ తేదీలోగా నివేదిక సమర్పిస్తుంది. నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర మీడియాతో మాట్లాడుతూ, జేడీ(ఎస్) నుంచి ఆరేడుగురు, బీజేపీ తరఫున నలుగురి నుంచి ఐదుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్టు తమకు సమాచారం ఉందని చెప్పారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వారిని జాతీయపార్టీగా బీజేపీ ఎంతమాత్రం క్షమించేది లేదన్నారు. ఈ చర్యకు ఎవరు పాల్పడి ఉండవచ్చనే దానిపై తమకు కొంత సమాచారం ఉందని చెప్పారు.

# నీట్ పరీక్షకు నిందితుడికి బెయిల్

**నాలుగు రోజుల తాత్కాలిక అనుమతి**

**పరీక్ష రాసేందుకు కోర్టు అవకాశం**

**కఠిన షరతులతో మంజూరు**



**ముంబై, జూన్ 19 మీడియా టుడే**

అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న 18 ఏళ్ల యువకుడికి నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు ముంబై ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నాలుగు రోజుల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షకు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 18 నుంచి 21 వరకు బెయిల్‌పై విడుదల చేసి, జూన్ 22 మధ్యాహ్నం 2 గంటలలోపు తిరిగి జైలులో లొంగిపోవాలని ఆదేశించింది. ప్రస్తుతం నవీ ముంబైలోని తలోజా కేంద్ర కారాగారంలో ఉన్న ఈ యువకుడిపై భారతీయ న్యాయ సంహిత కింద అత్యాచారం కేసుతో పాటు చిన్నారుల రక్షణ చట్టంలోని పలు నిబంధనల కింద అభియోగాలు నమోదయ్యాయి. బెయిల్ అభ్యర్థనపై విచారణ సందర్భంగా బాధితురాలు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని న్యాయస్థానానికి తెలియజేసింది. అయితే తనను లేదా తన కుటుంబ సభ్యులను ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరించకూడదని షరతు విధించాలని కోరింది. నిందితుడి తరఫు న్యాయవాది వాదిస్తూ, విద్యను కొనసాగించే అవకాశం కల్పించడం పునరావాస ప్రక్రియలో భాగమని తెలిపారు. వైద్య విద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు యువకుడికి అవకాశం ఇవ్వాలని కోరారు. పరీక్షకు సిద్ధమయ్యేందుకు కొంత సమయం అవసరమని, పోలీసుల భద్రత మధ్య పరీక్ష రాయాల్సి వస్తే మానసికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు. మరోవైపు ప్రభుత్వ తరఫు న్యాయవాది ఈ అభ్యర్థనను తీవ్రంగా వ్యతిరేకించారు. నిందితుడిపై ఉన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొన్నారు. అవసరమైతే ఒక్కరోజు మాత్రమే పోలీసుల పర్యవేక్షణలో పరీక్ష రాసేందుకు అనుమతించాలని సూచించారు. అయితే పూర్తి స్థాయి తాత్కాలిక బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి ఎస్.ఆర్. శర్మ, నిందితుడి ఉన్నత పాఠశాల అర్హత పత్రం, నీట్ ప్రవేశ పత్రాన్ని పరిశీలించారు. విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బెయిల్ ఇవ్వడానికి తగిన కారణాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అభియోగ పక్షం వ్యక్తం చేసిన ఆందోళనలను కఠినమైన షరతుల ద్వారా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం పలు నిబంధనలు విధించింది. బాధితురాలిని ఎట్టి పరిస్థితుల్లోనూ సంప్రదించకూడదని, సాక్ష్యాలను ప్రభావితం చేయకూడదని, కేసుకు సంబంధించిన ఎవరినీ ప్రలోభపెట్టడం లేదా బెదిరించడం చేయకూడదని స్పష్టం చేసింది. అలాగే నీట్ పరీక్ష రాసినట్లు ధ్రువీకరణ పత్రాలను జైలులో లొంగిపోయే సమయంలో సమర్పించాలని ఆదేశించింది. రూ.50 వేల పూచీకత్తుతో ఈ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది.

## విద్యార్థుల కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి

**కోటి రూపాయల సాయం కోరిన పార్టీ**

**ప్రధానమంత్రికి లేఖ రాసిన వ్యవస్థాపకుడు**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ఆందోళన**



**న్యూఢిల్లీ, జూన్ 19 మీడియా టుడే**

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వివాదం నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వివాదాల వల్ల విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ప్రవేశ పరీక్షలపై అనుమానాలు ఏర్పడటం వల్ల అనేక మంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని లేఖలో వివరించారు. పరీక్షా వ్యవస్థపై నమ్మకం దెబ్బతినడం యువతలో నిరాశను పెంచుతోందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఇటీవల పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. పిల్లల చదువుల కోసం కుటుంబాలు ఎన్నో త్యాగాలు చేస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో వారిని కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని విషాదమని అన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక, మానసిక పరంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల విశ్వాసాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరోవైపు జూన్ 20న కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విద్యార్థుల సమస్యలను దేశ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. కాగా, జూన్ 21న నీట్ పునఃపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్షలు పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణ, విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం అంశాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# చార్మినార్‌లో కల్తీ ఆహార గోదాముపై దాడి..

**- 110 కిలోల చికెన్ స్వాధీనం - ఇద్దరు బాధ్యుల అదుపులోకి - ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన అక్రమ కార్యకలాపాలు**

**హైదరాబాద్, జూన్ 19 మీడియా టుడే**

ఆహార కల్తీ, అసురక్షిత ఆహార తయారీపై కొనసాగుతున్న ప్రత్యేక నిఘాలో భాగంగా చార్మినార్ ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ ఆహార గోదాముపై అధికారులు ఆకస్మిక దాడి నిర్వహించారు. హైదరాబాద్ ఆహార కల్తీ నిఘా బృందం, ఆహార భద్రత అధికారులతో కలిసి హుస్సేనీఆలం పోలీసు స్టేషన్ పరిధిలోని పంచ్ మొహల్లా, న్యూ లాడ్ బజార్ ప్రాంతంలో ఈ తనిఖీలు చేపట్టింది. తనిఖీల సమయంలో ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే పరిస్థితుల్లో ఆహార పదార్థాల తయారీ, నిల్వ జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత అనుమతులు లేకుండానే గోదామును నిర్వహిస్తున్నట్లు తేలింది. ఆహార పదార్థాల తయారీలో నిషేధిత కృత్రిమ రంగులు ఉపయోగిస్తున్నట్లు, పాడైపోయిన వంట నూనెను పదేపదే వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అలాగే తాగునీటి నాణ్యతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం, పరిశుభ్రత ప్రమాణాలు పూర్తిగా విస్మరించడం, కీటకాల నివారణ చర్యలు చేపట్టకపోవడం వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు. గోదాము పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో ఆహార భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాడుల్లో సుమారు 110 కిలోల వేయించిన కోడి మాంసం, ఆరు డబ్బాల వంట నూనె, కృత్రిమ రసాయన రంగులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు బాధ్యులైన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. స్వాధీనం చేసుకున్న సామగ్రిని పోలీసుల ఆధీనంలో ఉంచారు. ఇలాంటి కల్తీ, అపరిశుభ్రమైన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఆహార విషబాధ, వాంతులు, విరేచనాలు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. పదేపదే ఉపయోగించిన నూనె, కృత్రిమ రంగుల వాడకం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. కాలేయం దెబ్బతినడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కూడా కారణమవుతాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు అనుమతి పొందిన ఆహార విక్రయ కేంద్రాల నుంచే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఆహార భద్రతకు విఘాతం కలిగించే ఘటనలపై వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



# మీ పిల్లలను ఏ స్కూల్లో చేర్పిస్తున్నారో ఒక్కసారి చెక్ చేయండి

**అది ప్రభుత్వ గుర్తింపు పొందినదా? లేదా ?**

**తెలంగాణ విద్యా శాఖ కీలక పెచ్చరికలను జారీ చేసింది.**

**అనురాధ రావు అధ్యక్షురాలు - బాలలహక్కుల సంఘం**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూన్ 19:** హైదరాబాద్ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు ,గుర్తింపు లేకుండా పుట్ట గొడుగుల్లా ప్లే స్కూళ్లు, ౖాతీఅఋతీఎ, ఎఅస్త్రప్ర ఒఎష్ట్రశీశీశ్రీ వెలిసాయి. అవి చిన్న చిన్న భవనాల్లో బహుళ అంతస్తుల్లో కనీస వసతులు లేకుండా తగినంత ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలలు 500 పైగా గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్నాయి.మన విద్యాశాఖ మంత్రి, అధికారుల దృష్టికి వచ్చినా, గాఢ నిద్రలో ఉన్నారు,వారికి ఏమీ పట్టదు.యధేచ్ఛగా స్కూళ్లు తమ వ్యాపారాలు చేస్తున్నాయి. పిల్లి కళు మూసుకుని పాలు తాగిన విధంగా ఉంది.తీసుకున్న జీతానికి న్యాయం చేయండి,పిల్లల భవిష్యత్తును నాశనం చేయకండి.విద్యాశాఖ అధికారులు మీ కుర్చిలనుండి దిగి పాఠశాలల తనిఖీలు నిర్వహించాలని బాలల హక్కుల సంఘం విన్నపం.ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూళ్ల వివరాలను జిల్లాల వారిగా, మండలాల వారిగా అధికారిక పోర్టల్లో అందుబాటులో పొందుపరిచారు. Website: www.schooledu.telangana,gov.in మన ముఖ్యమంత్రి గారు చెప్పేది ఒకటి, చేసేది వేరే. ఆ శాఖ ముఖ్య మంత్రి గారి దగ్గర వుంది. అధిక ఫిజులకు అడ్డుకట్ట వేస్తా అంటున్నారు కానీ దోపిడి చేస్తున్న ఉన్నారు స్కూల్ యాజమాన్యాలకు అడ్డుకట్ట వేయడం లేదు.తల్లిదండ్రులకు విజ్ఞప్తి,ఫీజులు కట్టే ముందు ఒక్క విషయం చెక్ చేయకపోతే మీపిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడొచ్చు.ఒక వేళ గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే ... విద్యా ప్రమాణాలు సరిగా ఉండవలి భద్రతా నిబంధనలు పాటించరు, మీ పిల్లల భద్రత మీదే. అర్హత లేని సిబ్బందితో భోధన భవిషత్తులో సర్టిఫికెట్లకు సమస్య అవుతుంది.స్కూల్ రికగ్నిషన్ తప్పనిసరిగా చెక్ చేయండి అధికారిక వెబ్ సైటులో ఆ స్కూల్ పేరు ఉందో లేదో చూడండి.అఫిలియేషన్ వివరాలు తీసుకోండి జదీూజు, ×జూజు శీట ళ్ఫ్వ దీఝతీస ఏదైనా సరే, దానికి సంబంధించిన వివరాలు.స్కూల్ ను స్వయంగా సందర్శించండి, ప్రకటనలు చూసి మోసపోకండి. తరగతి గదులు, భద్రత,మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యం,ఆట స్థలం, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఎలా ఉంది, ఒక వేళ బస్సు అయితే, ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఉందా? బస్సు లో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్, అన్ని అనుమతి పత్రాల గురించి అడగండి.చెల్లించిన డబ్బుకు రసీదులు అన్ని బద్ర పరుచుకోవాలి.అక్కడ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి, విద్యాబోధన ఏవిదంగా ఉంది అని. తెలుసుకోవాలి.అన్ని గుర్తింపు పత్రాలు చూడాలి.పిల్లల విద్య పెట్టుబడి కాదు, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయండి.స్కూల్ లో చేర్చుకునే సమయం లో పిల్లలకు ఐడి క్రియేట్ చేస్తారు అదే"పెన్"నెంబర్,11 డిజిట్స్ తో క్రియెట్ చేస్తారు, దీని వల్ల పిల్లల చదువులు ప్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు ట్రాక్ చేయడానికి, బోర్డు ఎగ్జామ్స్ కు ఉపయెగ పడుతుంది. ఇది క్రియేట్ అయ్యాక 'అపార్' ఐడి క్రియేట్ చేస్తారు,ఇది ఒక యూనిక్ ఐడి.12 డిజిట్స్ తో ఉంటుంది. ఈ ఐడి లో పిల్లల మార్కులు, వారి అకాడమిక్ రికార్డ్స్, సర్టిఫికెట్స్ అన్ని ఒక డిజి లాకర్ లో డిజిటల్ గా భద్రపరుస్తారు. ఎక్కడికైనా ట్రాన్స్ఫర్/ అడ్మిషన్ కోసం సులభం అవుతుంది.ాఅవ చీఫ్ఆశీఅ,ాఅవ ౖబఎవత్ ×ఞ అని నేషనల్ ఎజుకెషన్ పాలసీ 2020 ప్రకారం 2023/25 విద్యా సంవత్సరం నుండి ఇది ప్రారంభం అయింది.

# కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19 :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభ లో కాంగ్రెస్ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శు క్రవారం గాంధీ భవన్లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. ఈ దిశగా పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో గట్టి కృషి చేయాలన్నారు. దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన నాయకత్వానికి రాహుల్ గాంధీ ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశానికి దూరదృష్టి కలిగిన, ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, ఆ లక్షణాలన్నీ రాహుల్ గాంధీలో మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశంలోని యువత, రైతులు, కార్మికులు, మహిళలు, వెనుకబడిన వర్గాల సమస్యలను పార్లమెంట్తో పాటు ప్రజల మధ్యకు తీసుకెళ్లిన నాయకుడు రాహుల్ గాంధీయేనని అన్నారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్రల ద్వారా దేశ ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సామాజిక సమానత్వం సందేశాన్ని బలంగా చాటారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి, రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరెపల్లి రాజేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్, జగన్, వినోద్ సింగ్,నర్సింహ,ఓం ప్రకాశ్, చంద్రయ్య, చంద్రశేఖర్ తోపాటు పలు జిల్లా అధ్యక్షులు, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**350 మంది చిన్నారులకు సైకిళ్ల పంపిణీ -- 200 కేజీల భారీ కేక్ కట్ చేసిన జగ్గారెడ్డి**

**బీజేపీ నేతలకు జగ్గారెడ్డి సవాల్ -- కాంగ్రెస్ సేవలను గుర్తు చేసిన ౖజజ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,జూన్19.** సంగారెడ్డి పట్టణంలో లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ౖజజ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, చిన్నారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమ ప్రాంగణం మొత్తం కాంగ్రెస్ జెండాలు, రాహుల్ గాంధీ చిత్రాలతో అలంకరించబడింది. ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో ప్రజలను ఆహ్వానించారు. జన్మదిన వేడుకల సందర్భంగా 200 కేజీల భారీ కేక్ను ఏర్పాటు చేయగా, చిన్నారులతో కలిసి జగ్గారెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, యువకులు ఆనందోత్సాహాలతో కనిపించారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చిన జగ్గారెడ్డి, 350 మంది చిన్నారులకు సైకిళ్లను పంపిణీ చేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ సైకిళ్లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి చదువుకోసం దూర ప్రయాణం చేసే విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.సైకిళ్లు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులతో కలిసి ఫోటోలు దిగిన జగ్గారెడ్డి వారికి మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు "రాహుల్ గాంధీ జిందాబాద్", "జగ్గారెడ్డి జిందాబాద్" అంటూ నినాదాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు.

**బీజేపీపై జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు**

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జగ్గారెడ్డి బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అనేక కీలక కేంద్ర ప్రభుత్వ సంస్థలను తీసుకువచ్చిందని ఆయన గుర్తు చేశారు.దీఎజూూ, దీఞూ, ాఞఖీ, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలు కాంగ్రెస్ పాలనలోనే ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఈ సంస్థల ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు, ప్రాంతీయ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని ఆరోపించారు."కాంగ్రెస్ దేశ నిర్మాణానికి పునాది వేసింది. కానీ బీజేపీ నాయకులు నెహ్రూ పాలనను విమర్శిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పరిశ్రమలు, విద్యాసంస్థలు, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటు చేసి అభివృద్ధికి దారితీసింది కాంగ్రెస్ పార్టీ" అని జగ్గారెడ్డి అన్నారు.

**కాంగ్రెస్ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేసిన జగ్గారెడ్డి**

రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన సేవలను ప్రజలు మరవలేరని జగ్గారెడ్డి పేర్కొన్నారు. "రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఏమి చేశారో నేను ప్రజలకు వివరించగలను. దేశ సమగ్రత కోసం ఆ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది" అని అన్నారు.ఇక ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన, "12 ఏళ్ల పాలనలో యువతకు ఏమి లాభం చేకూరిందో చెప్పాలి. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారు" అని విమర్శించారు.



**"24 కోట్ల ఉద్యోగాలు బాకీ"**

ఉద్యోగాల అంశాన్ని ప్రస్తావిస్తూ జగ్గారెడ్డి బీజేపీ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని మోడీ, ఇప్పటివరకు యువతకు 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు. నిరుద్యోగం దేశంలో పెద్ద సమస్యగా మారింది" అని ఆరోపించారు.యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, రాహుల్ గాంధీ యువత సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, సాధారణ ప్రజలపై భారాలు పెరుగుతున్నాయని విమర్శించారు.

**"దేవుళ్లపై కూడా కుట్రలు చేస్తున్నారా..?"**

బీజేపీ మత రాజకీయాలు చేస్తోందని జగ్గారెడ్డి విమర్శించారు. "దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేస్తూ ఇతర పార్టీలను హిందుత్వానికి దూరం చేయాలని కుట్రలు చేస్తున్నారు. దేవుళ్లు ఒక్క పార్టీకి మాత్రమే చెందినవారు కాదు" అని అన్నారు.ప్రజల మధ్య విభజన రాజకీయాలు కాకుండా అభివృద్ధి, ఉపాధి, విద్య, సంక్షేమం వంటి అంశాలపై చర్చ జరగాలని సూచించారు. దేశ ప్రజలు నిజాలను అర్థం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**'రాహుల్ గాంధీ ప్రధాని కావాలి"**

దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజలు, ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని అన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**- పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి**

**ఆర్డఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు**

**- భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్తో కలిసి సమీక్ష.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 19(మీడియా టుడే):** జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.శుక్రవారం అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తొలి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, అటవీ అనుమతులు, సర్వే పనులు, కోర్టు కేసుల పురోగతిని ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్-1 కింద 1,522 ఎకరాలకు సంబంధించిన అవార్డులు పూర్తిగా జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్-2లో 2,365 ఎకరాలకు అవార్డులు జారీ చేసి భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్-3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేసి, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు-1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్డీఎల్సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సికిల్ సెల్ డే 2026 తీమ్ :-సర్వైవల్ గ్యాప్ ను పూరించడం : సికిల్ సెల్ వ్యాధిలో సమానత్వం




**చిలుకూరు :-జూన్ 19(మీడియా టుడే )** ఈరోజు చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ సికిల్ సెల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా ౖూాజ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ వ్యాధి జన్యు పరంగా సంక్రమిస్తుందన్నారు. మరియు వంశపారంపర్యంగా వస్తుందన్నారు. ఈ వ్యాధి ఉన్నవారిలో రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయన్నారు. ఈ వ్యాధి తల్లిదండ్రులకు ఉన్నట్లయితే వీరిని హైదరాబాదులోని జెనెటిక్ సెంటర్కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. కావున ముందస్తుగా వ్యాధిని గుర్తించినట్లయితే వారికి సరైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు. టీ హబ్ ద్వారా రక్త పరీక్షలు చేయించడం జరుగుతుంది.కావున ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్ మాధవ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, జూ.శీ డాక్టర్ శ్రీశైలం, మెడికల్ ఆఫీసర్ సుభాష్, ఆయుష్ డాక్టర్ సుశీల, డిపిఓ ఉమా, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీదేవి సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్,సిహెచ్ పద్మ ఎం పద్మ నర్సింగ్ ఆఫీసర్ రజని, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ మీాూం ల్యాబ్ టెక్నీషియన్ రామ్మోహన్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,గర్భిణీ స్త్రీలు ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం



**నడిగూడెం, జూన్ 19(మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో నడిగూడెం తహసిల్దార్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ శ్రీమతి ఎల్ మంగ గారిని శుక్రవారం శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో విశిష్ట సేవలు అందించి ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంతరాములు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, అసోసియేట్ అధ్యక్షులు అలుగుబల్లి అప్పారెడ్డి, ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ వేపూరి రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. అంజయ్య, రిటైర్డ్ విఆర్ఓ డి. వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి**

**రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి**

**-రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఎఎస్**




**జగిత్యాల మీడియా టుడే -జూన్ 19** భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని,సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని,రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.జగిత్యాల కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఎడి కిషన్ ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,మున్సిపల్ కమిషనర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆది అంబులెన్స్ ఆ లేక ఆటోనా

**ప్రయాణ వాహనాన్ని తలపిస్తున్న అంబులెన్స్ సేవలు**

**ఇప్పటికే సిబ్బంది కొరత మందుల కొరతతో అవస్థలు పడుతున్న రోగులు**

**రోజుకో విధంగా వార్తల్లో నిలుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి**

**ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం అంటున్న ప్రభుత్వ పెద్దలు**

**అందుకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు**



**జగిత్యాల మీడియా టుడే– జూన్ 19**

రోజుకు ఒక తీరుతో ప్రతిరోజు అలుపెరగకుండా వార్తల్లో నిలిచే జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఈరోజు మరో ఘనత సాధించి వార్తల్లోకెక్కింది.. ఇప్పటివరకు మందుల కొరత, నీటి కొరత, సిబ్బంది లేకపోవడం, ల్యాబ్ రిపోర్ట్ ఇవ్వడానికి కనీసం పేపర్ సదుపాయం కూడా లేదని వార్తల్లోని ఇచ్చిన మన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఈరోజు ఇంకో అడుగు ముందుకేసింది.. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలపై రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరూర్ క్యాంపు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జగిత్యాల పాత బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రికి రోగులను తరలించే క్రమంలో ఒకే అంబులెన్స్‌లో దాదాపు 12 మంది రోగులను కిక్కిరిసేలా తీసుకువచ్చిన ఘటన విమర్శలకు దారితీసింది. సాధారణంగా అత్యవసర వైద్య సేవల కోసం వినియోగించాల్సిన అంబులెన్స్‌ను ప్రయాణ వాహనంలా ఉపయోగించడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది.ఇదే కాకుండా ఆసుపత్రిలో సిబ్బంది కొరత, మందులు మరియు వైద్య పరికరాల కొరత కారణంగా రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, అంబులెన్స్ సేవలను మెరుగుపరచడంతో పాటు ఆసుపత్రుల్లో అవసరమైన సిబ్బంది, మందులు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన ఈ సమస్యపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక

**ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారు..**

**సామాజిక న్యాయం, యువత అభ్యున్నతికి రాహుల్ గాంధీ పోరాడుతున్నారు..**

**ప్రజా సమస్యల పరిష్కారం.. -ప్రజా సంక్షేమమే లక్ష్యం..**

**రాహుల్ గాంధీ భారత ప్రధాని అవుతారు..**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

**గాజంగి నందయ్య..**



**జగిత్యాల మీడియా టుడే– జూన్ 19**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజంగి నందయ్య ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజా శ్రేయస్సు ,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు నిరంతరం పోరాడుతున్నారని సమ సమాజ స్థాపనకు సామాజిక న్యాయం అందించడం ఆయన లక్ష్యాలు.. యువతకు స్ఫూర్తిగా నిలు స్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీని బావి భారత ప్రధానిగా మనం సంబోధిస్తున్నాం.. ఆయన ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆంక్షించారు... జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పక్షాన దేశంలోని కాంగ్రెస్ శ్రేణుల అందరికీ ఒక చిన్న విజ్ఞప్తి మనమందరం కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ఆయన అన్నారు .. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి , కొత్త మోహన్, బండ శంకర్, దుమల రాజ్ కుమార్, ముఖేష్ కన్నా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నాచేపల్లి ప్రాథమికపాఠశాలలో ప్రీ ప్రైమరీ మరియు 1వతరగతిలో విద్యార్థులనమోదు

**నేలకొండపల్లి జూన్ 19 మీడియాటుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోనినాచేపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ.1వ తరగతిలో విద్యార్థుల నమోదు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య మౌనిక. కుమారుడు. రెండవ వార్డు నెంబర్ కూరపాటి మాధవి పిల్లలను. గ్రామంలోనిఇతర ప్రజా ప్రతినిధులు.గ్రామ ఎద్దలపిల్లలను పాఠశాలలోచేర్పిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి చలపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపితం చేయాల్సిన బాధ్యతగ్రామ ప్రజలదే నని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్, వర్క్ బుక్స్ లు రెండుజతలయూనిఫాం.మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్యను అందించడానికి అనుభవజ్ఞులైన ప్రతిభావంతులైనఉపాధ్యాయులు ఉన్నారని. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందించే ఫలాలనువినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామపం చాయతీ ఉప సర్పంచ్. పంచాయతీ సెక్రటరీ బాబురావు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు. లక్ష్మీరజ్యం ప్రాథమికపాఠశాలప్రధానోపాధ్యాయుడుకో టేశ్వరరావు.ఏఏపీసీ చైర్మన్.పాఠశాల ఉపాధ్యాయుల బృందంప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొత్తూరుగ్రామపంచాయతీలో సైడ్ డ్రైన్లుపూడిక తీయిస్తున్న సర్పంచ్ కవిత. ఉపసర్పంచ్ రాధాకృష్ణ

**నేలకొండపల్లి జూన్ 19 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ లోని సైడ్ కాలువలు. చెత్త తొలగింపటం వంటి పనులను శుక్రవారంగ్రామపంచాయతీసర్పంచ్. గ్రామపం చాయతీ ఉపసర్పంచ్ వల్లా రాధాకృష్ణ. దగ్గరుండిచేయిస్తున్నారు. రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని దృష్టిలో ఉంచుకొని ముందు చూపుతో కాల గ్రామంలోని కాలువలు మొత్తం పూడిపోయి మట్టి చెత్తాచెదారంతో నిండి ఉన్నాయి. వర్షాకాలంలో ఏమాత్రం కొద్ది వర్షం కురిపినా కాలువలల్లో నీరు పోవు దాని దృష్టిలో ఉంచుకొని పూడిక చెత్తాచెదారన్ని తొలగిస్తున్నట్టువారు చెప్పారు. ఈకార్యక్రమంలోఆ ర్డబ్ల్యూఎస్ ఈలక్ష్మీభవాని.గ్రామపంచాయతీ కార్యదర్శిరవి. వార్డ్ మెంబర్. వెంకటరామారావు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియతమ నేత భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగి భారత్ జోడోయాత్ర పేరిట అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ,ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడీ పాలక వర్గాల పాలనలో ప్రజలకు మేలు జరగదు

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**

**కామ్రేడ్ కర్రె పాండరన్న ప్రథమ వర్ధంతి సభలో స్పష్టం చేసిన సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ**



**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

భారత దోపిడీ పాలక వర్గాలు పోటీ పడి పాలనను కొనసాగిం చినప్పటికి భారత ప్రజలకు ఎలాంటి మేలు జరగకపోగా ,ప్రజలు జీవించే హక్కును,కనీస స్వేచ్ఛను హరించి వేయడంతో పాటు సౌకర్యాలను, సమానత్వాన్ని లేకుండా చేస్తూ ప్రజలను వివిధ రూపాలలో దోపిడీ, పీడనలకు గురిచేస్తారని,గడిచిన 79 సంవత్సరాల పాలన ముఖ్యంగా బీజేపీ మోడీ 12 సంవత్సరాల మతోన్మాద పాలన తీరూ ఇదే స్పష్టం చేస్తుందని,ప్రజలకు ప్రత్యామ్నాయం,విముక్తి మార్గం ఒక్క నక్సల్బరీ పంథా ద్వారానే సాధ్యమని,అందుకు నక్సల్బరీ మార్గానికి మరణమంటూ లేదని,కామ్రేడ్ కర్రె పాండరన్న ఈ పంథా మార్గంలోనే అమరత్వం పొందిన వారకు విప్లవోద్యమంలో ముందు వరుసలో ఉన్నాడని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు.జూన్ 19 శుక్రవారం నాడు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ కర్రె పాండరన్న ప్రథమ వర్ధంతి సభ మల్లాపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీ సెంటర్లో ఉన్న సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జెండా దిమ్మె పై గ్రామ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మోటె అంజయ్య జెండాను ఎగురవేయగా,కామ్రేడ్ పాండరన్న చిత్ర పటానికి పాండరన్న సతీమణి కర్రె లక్ష్మి, వారి కుమారులు కర్రె జహంగీర్, కర్రె మధు,కోడళ్ళు కర్రె భాగ్య, కర్రె శిరీష , పుప్పాల సత్తయ్య పార్టీ కార్యకర్తలు ,నాయకులు అభిమానులు పూలమాలలు వేసి రెండు నిముషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కామ్రేడ్ పాండరన్న వర్ధంతి సభలో జనార్ధన్,సహదేవ్, అడివయ్య, కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ పాండరన్న, సీపీఐ ఎం.ఎల్ ఆవిర్భావ కాలం నుండి విప్లవోద్యమంలో కొనసాగుతూ వస్తూ,ఆలేరు ప్రాంత అమరవీరులు కామ్రేడ్ బంద్రు నర్సింహులు,కామ్రేడ్ కటకం అంజన్న,ఘఫూర్, సాధిక్,పారెల్లి యాదన్న,పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి, కట్టా నర్సింహారెడ్డి తదితరుల నాయకత్వంలో దున్నే వారికే భూమిపోరులో,రైతాంగ పోరాటంలో,జీతగాళ్లకు వేతనాలు,వ్యవసాయ కూలీలకు జీవనోపాధి,కూలీ రేట్లు, దొరల దోపిడీకి,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన మహోద్యమంలో అగ్రభాగాన ఉన్నాడని తెలిపారు.నేడు బీ జే పీ మోడీ ప్రభుత్వం ప్రశ్నించే వాళ్ల పై అప్రజాస్వామిక,రాజ్యాంగ విరుద్ధంగా దాడులను కొనసాగిస్తుందని, నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశంలో కోట్లాది మంది మెడికో విద్యార్థుల భవిష్యత్ అగమయిందని నిరసన వ్యక్తం చేస్తూ,అందుకు బాద్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ దీప్కే,తదితరులపై దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బర్మ బాబు, చిర బోయిన కొమురయ్య, అరుణోదయ జిల్లా కార్యదర్శి వై.సిద్దులు, పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, కళ్లెం బాల్ నర్సయ్య,కళ్లెం శ్రీను, ఆకుల కృష్ణ,ఇక్కిరి సిద్దులు, పెద్దమ్మల రాములు,హమాలీ కార్మిక ప్రతినిధి సంచు రాములు, గ్రామ యువకులు బావండ్ల మహేష్,దుద్దూరు హర్షవర్మ సంపత్,మోటే వినయ్,పుచ్చుల కృష్ణ,పిట్టల భూపాల్,పిట్టల జేషు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం బదావత్ రాఘవేందర్, హవేళీఘనపూర్ మండలం పోచంరాల్ తండాకు చెందిన విద్యార్థి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరుగుపల్లిలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, బీసీ హాస్టల్‌లో నివసిస్తూ విద్యను అభ్యసించాడు.పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినందుకు, జిల్లా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ కాలేజెస్ (దీూజ) పథకం ద్వారా హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలో ఉచిత సీటు పొందాడు.ప్రభుత్వ సహకారంతో ఇంటర్మీడియట్ విద్యను విజయవంతంగా పూర్తి చేశాడు. తెలంగాణ ఈఏపీసెట్ పరీక్షలో సుమారు 2000 లోపు ర్యాంకు సాధించాడు.జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించి, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో కూడా మంచి ప్రతిభ కనబరిచాడు.ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ వారణాసి (దీఒఖ) లో కంప్యూటింగ్ అండ్ మ్యాథమెటిక్స్ బ్రాంచ్‌లో ప్రవేశం పొందాడు.ఈ సందర్భంగా విద్యార్థి నేడు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిశాడు.కలెక్టర్ మారుమూల గ్రామం నుంచి ఐఐటీ వారణాసి వరకు అతని విద్యా ప్రస్థానాన్ని అభినందిస్తూ, ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని, విద్య ఒక మనిషిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుందని విద్యార్థికి సూచించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐ=ూ అంబాదాస్ రాజేశ్వర్ , జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు ఏఎస్ఓ నవీన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి మురళీమోహన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి ప్రధానోపాధ్యాయులు రమేష్ మరియు రాఘవేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘం మహాసభలకు అధిక సంఖ్యలో తరలిరండి : CPM పిలుపు



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 19)**

మహబూబ్ నగర్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహా సభలకు ధరూరు మండల కేంద్రం నుండి వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం ముందు మహాసభల పోస్టర్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వ్యవసాయ కార్మికుల ఉపాధి,కూలీల హక్కుల కోసం కొట్లాడుతూ నిరంతరం వారిని చైతన్యం చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు 20, 21 22 తేదీలలో మహబూబ్ నగర్ లో జరుగుతున్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నుండి ర్యాలీ ప్రారంభమై,ఎంబీసీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఎంపీ సదాశివం సహా అగ్ర నేతలు హాజరు కానున్నారని తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దానిని ఒక పథకంగా మార్చి, పేదలకు కూలి డబ్బులు ఇవ్వకుండా పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా చేస్తూ పేదల కొనుగోలు శక్తిని నిర్వీర్యం చేస్తున్న విధానాలను సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు.దేశంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలకు ఉపాధిని దూరం చేస్తూ యూనియన్ గవర్నమెంట్ అనుసరిస్తున్న విధానాలు, పేదల కోసం రానున్న 3 సంవత్సరాల కాలంలో చేయనున్న పోరాటాల గురించి మహాసభలలో చర్చించనున్నట్లు తెలిపారు. మహాసభలకు ధరూర్ మండల కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల సీపీఎం నాయకులు హమాలీ నరసింహులు, మోష ఆంజనేయులు, తిమ్మప్ప, గోవిందు రిక్షా దేవన్న మన్యం తదితరులు పాల్గొన్నారు.

# చదువే భవిష్యత్‌కు బంగారు బాట

**ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి - ఎంఈఓ శంకర్**

**సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం**

**విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ**




**మెదక్ జిల్లా మీడియా టుడేజూన్ 19**

చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత స్థానం లభిస్తాయని మెదక్ ఎంఈఓ శంకర్ అన్నారు. మెదక్ పట్టణంలోని ఫతేనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విద్యా వేడుకగా మారింది. చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ, విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు.అక్షరాభ్యాసంతో ప్రారంభమయ్యే విద్యా ప్రయాణం ఉన్నత శిఖరాలకు చేర్చగలదని ఆయన అన్నారు. చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి పెంపొందిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంత గానో ఉపయోగపడ తాయని తెలిపారు.శ్రీ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తు న్నామని చెప్పారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలతో చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజమణి, గౌస్ ఖురేషీ, ప్రధానోపాధ్యాయుడు దేవాజీ దేవాజీ అశోక్, ఉపాధ్యాయులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాల్ టికెట్, ఐడీ ప్రూఫ్ తప్పనిసరి

**పెన్నును కూడా పరీక్ష కేంద్రంలోనే అందజేస్తారు - పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్--163 దీచీూ అమలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**

మెదక్ జిల్లాలో ఈ నెల 21న నిర్వహించనున్న చీజుజు (ఖ+)--2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం పరిసరాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీచీూ)--2023లోని సెక్షన్--163 అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.పరీక్ష రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రం పరిసరాల్లో ప్రత్యేక ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా నిలవడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, మైకులు, డీజేల వంటి ధ్వని విస్తరణ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తెలిపారు. అందువల్ల విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డు (ఐడీ ప్రూఫ్) మాత్రమే వెంట తీసుకురావాలని, పరీక్షకు అవసరమైన పెన్నును కూడా పరీక్ష కేంద్రంలోనే అందజేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ వాచీలు, కాలిక్యులేటర్లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం పరిసరాల్లోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ కేంద్రాలు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు ప్రత్యేక పెట్రోలింగ్, నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు ప్రజలు, తల్లిదండ్రులు, సంఘాల ప్రతినిధులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఘట్కేసర్ సర్కిల్ జూన్ 19**

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ సర్కిల్ లో ఆయన పర్యటించి ప్రధానంగా నీరు నిలిచిపోయే ప్రాంతాలను విస్తృతంగా తనిఖీ చేసి కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. గత కొన్ని సంవత్సరాలుగా రాంపల్లి ఎక్స్ రోడ్ వద్ద వర్షపు నీటితో నిండిపోయి ప్రజలు ఇబ్బంది పడే ప్రాంతాన్ని తనిఖీ చేసి, వర్షపు నీటిని సులభంగా మళ్లించడానికి, భారీ వర్షాల సమయంలో ముంపును నివారించడానికి చేపడుతున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హెచ్ఎండిఏ అధికారులను ఆదేశించారు. అనంతరం అవుషాపూర్, పోచారంలోని అరుంధతి కాలనీ, హిమగిరి కాలనీ, ఎన్ టి పి సి ఎక్స్ రోడ్, స్వర్ణ గిరి కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, ఘట్కేసర్ బుగ్గనగర్ కల్వర్టు వద్ద నీరు నిలిచి అవకాశమున్న ప్రాంతాలను పరిశీలించిన ఆయన వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే నీటి నిలువ సమస్యల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ కుమార్, హెచ్ఎండిఏ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివారెడ్డి, ఘట్కేసర్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ రవి కిరణ్, విశేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

## గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**

మెదక్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రజతోత్సవ మహోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శుక్రవారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ గోపుర శిఖరానికి అభిషేకం నిర్వహించి, అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఎస్పీకి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించినట్లు ఎస్పీ తెలిపారు. రజతోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎస్పీకి స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయా చేయాలి

## రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19 :**

భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని,రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్,పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19 :**

కరీంనగర్ జిల్లా లోని అన్ని గ్రామాల్లో విరివిగా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పశు వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న జిల్లా ప్రధాన పశువుల ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు.రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రి ద్వారా పశువులకు అందిస్తున్న సేవలు, వాక్సినేషన్, మందుల వివరాలు తెలుసుకున్నారు. గదులు కలియ తిరుగుతూ ల్యాబరేటరీ, శస్త్ర చికిత్స గదులు,ఎక్స్ రే గది, మందుల గది పరిశీలించారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. శిథిల భవనం తొలగించండి:ఆస్పత్రి ముందు శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని పరిశీలించి..తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. పాత భవనం స్థానంలో ఫౌంటెయిన్, పార్కింగ్ ప్లేస్, జంతువుల శవపరీక్ష ఏర్పాటు చేయాలన్నారు.పక్కనున్న మరో భవనాన్ని జంతువుల ఆపరేషన్ కోసం వినియోగించాలని సూచించారు.ఇక్కడున్న అన్ని పరికరాలను సద్వినియోగం చేసుకుంటూ పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు నరేష్ కుమార్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# శాతవాహనలో “బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ” పుస్తకావిష్కరణ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19 :**

కరీంనగర్ స్థానిక శాతవాహన విశ్వవి ద్యాలయం వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన “బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ” పుస్తకాన్ని శుక్రవారం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ పాల్గొనగా పుస్తక ప్రధాన రచయిత వాణిజ్యశాఖాధిపతి, ఓఎస్డీ టు విసి డా. డి. హరికాంత్ , సహ రచయిత వాణిజ్య శాఖ పరిశోధక విద్యార్థి, గోదావరిఖని పీజీ కళాశాల అధ్యాపకుడు అనిల్ బోనాల రచించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, పరిశోధన పద్ధతులపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకం రూపొందించడం అభినందనీయమని అన్నారు. పరిశోధన రంగంలో నాణ్యత పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో అకాడమిక్ ప్రచురణలు రావడం విశ్వవిద్యాల యానికి గర్వకారణమని అన్నారు. రచయితలు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు వెలువరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు, డా. మనోజ్ కుమార్, కిషన్ తదితరులు పాల్గొని రచయితలను అభినందించారు.

# ఉద్యాన నర్సరీలను బలోపేతం చేస్తాం

## ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,జూన్ 19,2026:**

ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని ఉద్యాన నర్సరీలను బలోపేతం చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఐటిడిఏ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఐఏఎస్ తెలిపారు.శుక్రవారం నాడు ఐటిడిఏ అధికారులతో కలిసి మంచిర్యాల జిల్లా భీమారంలోని ఉద్యాన నర్సరీని సందర్శించి అక్కడ పెంచుతున్న వివిధ రకాల మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు, అవసరమైన వసతులు కల్పించాలని ప్రాజెక్ట్ అధికారిని అక్కడి అధికారులు కోరారు. అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, రైతులకు ఉపయోగపడే అన్ని రకాల పంటలపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కోరారు.ఈ కార్యక్రమం లో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి, ఉద్యాన అధికారి సందీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం



**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో ఎంఈవో కె మహాదేవరెడ్డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొసనలక్ష్మమ్మ, ఉపసర్పంచ్ బట్టు మహేష్ మరియు మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య, ప్రధానోపాధ్యాయులు సంతోష, గ్రామ యువత శ్యామల నరేష్, కొసన మల్లేష్, కొసన నరేష్, బొంత దయాకర్,బట్టు నరేశ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖల ఎన్నిక

**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని వర్టూర్, చందేపల్లి, కదిరేణిగూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు నూతన గ్రామ శాఖలను నియమించాలని మండల శాఖను ఆదేశించగా శుక్రవారం రోజు మండల అధ్యక్షులు గంగాపురం మల్లేశం ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది .ఆయా గ్రామాల కార్యకర్తల అభిప్రాయం మేరకు అందరు ఏకగ్రీవమై వర్టూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా గువ్వ పరుశారాములు,చందేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా బొట్ల సంజీవ, కధిరేణి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా పైళ్ళ గణపతి రెడ్డిలను గ్రామశాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధన కార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, ముత్తి రెడ్డి గూడెం సర్పంచ్ బుడిగే బాలరాజు, మోటకొండూరు టౌన్ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యాసాగల్ల చందు ఆయా గ్రామాల మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యూఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక్కుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో శుక్రవారం రోజు ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతివిద్యార్థులకుఅక్షరాభ్యాసం చేపించడం జరిగింది.అనంతరం ఒకటవ తరగతి మరియు ఐదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల స్వామి(చిరంజీవి),గ్రామ కార్యదర్శి రామకృష్ణారెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచార్యులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు బోడ అబ్బ సాయిలు, గోధుమ కుంట శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.

# కోరండ్ల శ్రీనివాస్ ఆపరేషన్ కోసం 6లక్షల ఎల్ఓసీ అందచేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



కోరండ్ల శ్రీనివాస్(సింధు ఆర్ట్స్) అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఆపరేషన్ కోసం 6 లక్షల రూపాయలు ఖర్చవుతున్నందున వారిది నిరుపేద కుటుంబం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి తెలియ పర్చగా సానుకూలంగా స్పందించి 6,00,000 లక్షల రూపాయల ఎల్ఓసీ(లేటర్ ఆఫ్ క్రెడిట్) ఇవ్వడం జరిగింది.వారికి ప్రత్యేక ధన్యవాదములు ఎంఎల్ఏ ఆశీర్వాదంతో ఒక సామాన్య నాయకునిగా మల్లెల శ్రీకాంత్ చేతుల మీదుగా ఎల్ఓసీ నీ వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ప్రత్యేకంగా ఎంఎల్ఏకి హృదయ పూర్వక ధన్యవాదములు అని తెలియజేసారు.

# దేగాంలో అగ్నివీర్ జవాన్‌కు ఘన సన్మానం



**భైంసా జూన్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

మనం హాయిగా స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ బతుకుతున్నామంటే దానికి కారణం సైనికులు. వారు తమ కుటుంబాలను విడిచి రాత్రింబవళ్లు కళ్లలో వత్తు లేసుకొని దేశాన్ని కాపాడుతుంటేనే మనం గుండెలపై చేయివేసుకొని కంటినిండా నిద్రపోగలుగుతున్నాం అని దేగాం గ్రామానికి చెందిన వాగ్మారే లక్ష్మణ్, గంగాధర్ రోల్ల లక్ష్మణ్ పలువురు గ్రామ ప్రజలు అన్నారు.దేగాం గ్రామానికి చెందిన మహాగాం సంతోష్ ఇటీవల అగ్నివీర్ ఆర్మీ జవాన్ గా ఉద్యోగం సాధించారు.ఈ సందర్భంగా వాగ్మారే లక్ష్మణ్, గంగాధర్ రోల్ల లక్ష్మణ్ పలువురు గ్రామ ప్రజలు కలసి మహాగాం సంతోష్ ను శుక్రవారం శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆర్మీలో ఉద్యోగాలు చేస్తున్న వీరిని ఆదర్శంగా తీసుకొని, దేశ రక్షణలో పాలుపంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

# ‘దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ’

**-భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష**

**-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్‌వాష్ క్రీమ్ పేరుతో వచ్చి.. మహిళ మెడలో చైన్ లాక్కెళ్లాడు

**- ఉప్పల్ పోలీసుల చాకచక్యంతో చైన్ స్నాచర్ అరెస్ట్**

**- నిందితుడి నుంచి 37 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం**



**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ఫేస్‌వాష్ క్రీమ్ కొనుగోలు చేస్తానంటూ వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లిన చైన్ స్నాచింగ్ నిందితుడిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 37 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌కు చెందిన కాసుల సంధ్య (35) హనుమాన్ సాయినగర్‌లోని శ్రీ సాయి కాస్మెటిక్స్ షాప్‌లో సేల్స్‌వుమన్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 18న మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో ఓ యువకుడు ఫేస్‌వాష్ క్రీమ్ కొనుగోలు చేయాలంటూ షాప్‌లోకి వచ్చాడు.క్రీమ్ తీసేందుకు సంధ్య వెనక్కి తిరిగిన సమయంలో ఆమె మెడలో ఉన్న సుమారు 37 గ్రాముల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే రోజు సాయంత్రం 4 గంటల సమయంలో సోమవారం మార్కెట్ లేన్ ప్రాంతంలో ఉప్పల్ పోస్టాఫీస్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణలో అతను చైన్ స్నాచింగ్ చేసినట్లు అంగీకరించడంతో అరెస్ట్ చేశారు. నిందితుడిని కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం సజ్జనాయక్ తండాకు చెందిన బంకత్ శ్రీనివాస్ (21)గా గుర్తించారు. ప్రస్తుతం హైదరాబాద్ ఎస్.ఆర్.నగర్‌లోని అన్నపూర్ణ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడి వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# గీతంలో అ జ్ఞాత వీరులకు సన్మానం

**ఆనందోత్సాహాల మధ్య ఉత్సాహంగా ముగిసిన ముదిత 4.0 వేడుక**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 19 :**
సురక్షితమైన, ఆహ్వానించదగిన, సుసంపన్నమైన ప్రాంగణ వాతావరణాన్ని సృష్టించడంలో అంకితభావంతో కీలక పాత్ర పోషించే ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్, సహాయక సేవల బృందాలను గౌరవిస్తూ, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన వార్షిక ఉద్యోగుల గుర్తింపు, అభినందన కార్యక్రమం ముదిత 4.0ను శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఇతరుల సంతోషం, విజయాలను చూసి ఆనందించడం అని అర్థం వచ్చే సంస్కృత పదం 'ముదిత' నుంచి ఉద్భవించిన ఈ కార్యక్రమం కృతజ్ఞత, సేవ, జట్టు కృషి, సామూహిక విజయం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. విశ్వవిద్యాలయ కమ్యూనిటీకి మద్దతుగా తెర వెనుక అవిశ్రాంతంగా పనిచేసే ఉద్యోగుల అమూల్యమైన సహకారాన్ని గుర్తించే ఒక ఆదరణీయమైన సంప్రదాయంగా ముదిత గత మూడేళ్లగా రూపుదిద్దుకుంది. ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుధ్య, వంటలు, నిర్వహణ, సాంకేతిక విభాగం, తోటపని, పరిసరాలను ఆహ్లాదంగా తీర్చిదిద్దేవారు, హాస్టల్ సిబ్బంది, రవాణా, ప్రాజెక్టులు, ఐటీ, ధ్వని-దృశ్యం (ఆడియో-విజువల్) విభాగం, మానవ వనరులు, ఆర్థిక, పరిపాలనా విభాగాలతో పాటు ఇతర సహాయక విభాగాల సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠత, నూతన ఆవిష్కరణలు, జట్టు కృషి, అంకితభావం, సుదీర్ఘ సేవానుభవాలను వేడుకగా జరుపుకున్నారు. తమ బాధ్యతలను శ్రద్ధగా నిర్వర్తించే వ్యక్తులు, బృందాలను గుర్తించే ఈ కార్యక్రమంలో, బాగా పనిచేసిన వారిని గుర్తించి అవార్డులతో సత్కరించడంతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది, సందర్శకులకు సేవ చేయడంలో తమ బృందాలు అచంచలమైన నిబద్ధత ద్వారా ప్రతిరోజూ ఒక అద్భుతాన్ని సృష్టిస్తాయన్నారు. యాజమాన్య స్ఫూర్తి, అభిరుచి, కరుణతో వారు అందరికీ నమ్మకమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఒక గొప్ప సంస్థ యొక్క విజయం కేవలం విద్యా నైపుణ్యం పైనే కాకుండా, దాని లక్ష్యానికి మద్దతుగా నిస్వార్థంగా పనిచేసే వారి అంకితభావంపై కూడా ఆధారపడి ఉంటుందని విశ్వవిద్యాలయ నాయకత్వం అభిప్రాయపడింది. వర్సిటీ మంచి పనితీరు, అభివృద్ధికి కీలకమైన, పైకి పెద్దగా కనిపించని వ్యక్తుల కృషికి ముదిత ఒక నివాళ అని వారు ఉద్ఘాటించారు. ముదిత 4.0 అభినందన, సమ్మిళితత్వం, గౌరవం, విశిష్ట సేవా సంస్కృతిని పెంపొందించడానికి గీతం నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఒక విశ్వవిద్యాలయం యొక్క నిజమైన బలం, ఆ ప్రాంగణాన్ని అభ్యసన, ఐక్యత, అభివృద్ధి, శ్రద్ధకు నెలవైన ప్రదేశంగా తీర్చిదిద్దడానికి దోహదపడే ప్రతి ఒక్కరి సమష్టి కృషిలోనే ఇమిడి ఉందనే శక్తివంతమైన సందేశంతో ఈ వేడుక ముగిసింది.

# ఏక్ మినార్ మసీదులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**- వందలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యులు**

**- నియో విజన్ ఐ ఆసుపత్రి సహకారంతో కార్యక్రమం**

**- ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యమన్న నిర్వాహకులు**



**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ఏక్ మినార్ మసీదు ప్రాంగణంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో, హబ్సిగూడలోని నియో విజన్ ఐ ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.శుక్రవారం నమాజ్‌కు వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు డాక్టర్ వర ప్రసాద్, డాక్టర్ శృతి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య సూచనలు అందించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్ అలీ, ఉపాధ్యక్షులు మక్దూమ్, కార్యదర్శి షేక్ ఫారూక్, ఖజాంచి నసీర్, రఫీ, బాబా, మహ్మద్ ఫాసీ, గౌస్, అత్తావుల్లా తదితరులు పాల్గొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియో విజన్ ఐ ఆసుపత్రి వైద్య బృందానికి, మసీదు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# ఉప్పల్‌లో నేడు విద్యుత్ అంతరాయం

**- నిర్వహణ పనుల నేపథ్యంలో సరఫరా నిలిపివేత**

**- బ్యాంక్ కాలనీ, బోడుప్పల్ ఫీడర్ల పరిధిలో ప్రభావం**

**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా రెండు ఫీడర్ల పరిధిలో నిర్ణీత సమయాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ ఉప్పల్ సెక్షన్ ఏఈ ఎం. నిఖిల్ తెలిపారు.33/11 కేవీ ఉప్పల్ సబ్‌స్టేషన్ నుంచి వెలువడే 11 కేవీ బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. బ్యాంక్ కాలనీ, ప్రశాంత్ నగర్, బైరపగడ్డ, ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, జహీద్ నగర్, ఉప్పల్ పిస్తా హౌస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.అదేవిధంగా 11 కేవీ బోడుప్పల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఉప్పల్ మెయిన్ రోడ్, కుమ్మరిబస్తీ, శ్రీరామ కాలనీ, టీఎక్స్ ఆసుపత్రి ప్రాంతం, భారత్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రభావం ఉంటుందని తెలిపారు.నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని టీజీఎస్పీడీసీఎల్ ఉప్పల్ సెక్షన్ ఏఈ ఎం. నిఖిల్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మండలంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మందమర్రి రూరల్, జూన్ 19,(మీడియా టుడే ).**
దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన రాహుల్ గాంధీ అని మందమర్రి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీవన్ అన్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిల్ పేట్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలందరికీ పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం మందమర్రి మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ మాట్లాడుతు భారతదేశంలో టెలికాం ఐటీ విప్లవ పితామహుడిగా రాజీవ్ గాంధీని పరిగణిస్తారు. "గరీబీ హఠావో" (పేదరిక నిర్మూలన) అనేది 1971లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఇచ్చిన నినాదం అని అన్నారు.భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.మండలం సర్పంచ్ లు నేందుగురి పున్నం, సుంకరి సతీష్, సెగ్యం వెంకటేష్, పెంచాలమధు,రామ మటెంకి తిరుపతి ,బచ్చలి రాములు. వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు..గందే రాంచేందర్,మాసు సంతోష్ కుమార్, ఆకుల అంజి, నర్సింగోజు తిరుపతి, గోదారి రాజేష్, కమల మనోహర్, ఆసంపల్లి రాజయ్య, పెంచాల రాయలింగు, సిద్ధం జనార్ధన్ ,తాజ్, వేల్పుల చిరంజీవి, ముఖిద్,సాయి, సుధాకర్,పోచం,సునీల్, మనోహర్,రాములు ,సమ్మయ్య వినయ్, తిరుపతి, శంకర్,వేల్పుల శంకర్,మల్లేష్,రాజన్న,శ్రీనివాస్ కార్తీక్,రాజు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినాన్ని మరచిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకులు! అభిమానుల ఆవేదన!!

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో జన్మదిన వేడుకలు నిర్వహించక పోవడంపై కాంగ్రెస్ అభిమానులు, పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి కీలక నాయకుడైన రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా మండల స్థాయిలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ ద్వారా రాజకీయంగా ఎదిగినప్పటికీ, పార్టీ అగ్రనేత జన్మదినాన్ని గుర్తించకపోవడం శోచనీయమని అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకుల్లో ఎవరైనా జన్మదిన వేడుకలు నిర్వహిస్తారని ఆశించినప్పటికీ, అలాంటి కార్యక్రమాలు కనిపించకపోవడంతో అభిమానుల ఆశలు నిరాశగా మారాయని వారు తెలిపారు.ఈ విషయంపై మండల ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా పార్టీ పట్ల బాధ్యత కలిగిన నాయకులు, కార్యకర్తలు చైతన్యంతో వ్యవహరించాలని కోరారు. అలాగే రాహుల్ గాంధీ జన్మదినాన్ని విస్మరించిన వెల్దుర్తి మండల నాయకుల వ్యవహారంపై పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉందని అభిమానులు అభిప్రాయపడ్డారు.

## మహాప్రస్థానం పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**మీడియా టుడే మధిర:**



మధిర మున్సిపాలిటీలో చేపట్టిన మహాప్రాస్తాను అండర్ డ్రైనేజీ వర్క్ పనులను ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో నాణ్యత లోపం జరక్కుండా చూడాలని, వేగవంతంగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సామ్యూల్ ఇజ్రాయిల్ పాల్, చైర్పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్ పర్సన్ కోన దని కుమార్ , 17వ వార్డు కౌన్సిలర్ మొలకలపల్లి వినయ్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



జాతీయ నేత లోక్సభ ప్రతిపక్ష నాయకులు,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల సంయుక్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి యువ నేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న గొప్ప గాందేయవాది రాహుల్ గాంధీని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి,టిపిసిసి నాయకులు ప్రతాపరెడ్డి,మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జీలు,వివిధ హోదాలో ఉన్న నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబానగర్ స్క్రాప్ షాపుపై చర్యలు తీసుకోవాలి

**- శబ్ద కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామని బస్తీవాసుల ఫిర్యాదు**

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశ్రయించిన కాలనీ వాసులు**

**- త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ**



**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం డివిజన్ బాబానగర్ కాలనీలో అక్రమంగా నిర్వహిస్తున్న స్క్రాప్ షాపు వల్ల శబ్ద కాలుష్యం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక బస్తీవాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు.బస్తీవాసుల సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారిని వెంట తీసుకుని ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. కాలనీలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న స్క్రాప్ షాపుపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్ సమస్యను పరిశీలించి త్వరలోనే సంబంధిత వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబానగర్ బస్తీవాసులు మనోజ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు అడ్డా గద్వాల మున్సిపాలిటీ - మున్సిపల్ సిబ్బంది

**కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు బిఆర్ఎస్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూన్ 19)**
గద్వాల పట్టణంలోని నూతన షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లలో మున్సిపల్ అధికారుల అక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి.మున్సిపల్ కమిషనర్ ఇంట్లోనే 117 టెండర్ ఫారాలుమున్సిపల్ కమిషనర్ ఇంట్లోనే టెండర్ ఫారాల స్కృటీని నిర్వహిస్తుండడంతో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ ను బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రశ్నించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారి తన విధులను కార్యాలయంలో తప్ప వ్యక్తిగత నివాసాలలో నిర్వహించరాదు అని నిబంధన ఉన్నప్పటికీ మున్సిపల్ కమిషనర్ మాత్రం అంతా నా ఇష్టం నన్ను ఆపేదెవరు అంటూ వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.సిబ్బంది మొత్తం (RO, RI.etc) కమిషనర్ ఇంట్లోనే ఉంచుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అధికార పార్టీ కౌన్సిలర్లకు వత్తాసుపలికే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా వ్యవహరిస్తున్న కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ టెండర్లలో వ్యవహరిస్తున్న ప్రతి ఒక్క అడుగు అక్రమమే మే19కి టెండర్ మొదటి నోటిఫికేషన్ అది 06వ తేది వేలం రెండవ సారీ నోటిఫికేషన్ 09 వ తేదీ వేలం మూడవ సారి నోటిఫికేషన్ జూన్ 19 టెండర్ వేలం అంటూ ఊరిస్తూ అందరిని తప్పుదారి పట్టిస్తు సొంత వ్యాపారం లాగా ఈ టెండర్ లో వ్యవహరిస్తున్నారు ఆరోపించారు.

మీడియా టుడే

శనివారం, జూన్20, 2026

## గాలిపెల్లి శ్రీ ముత్యాల ఎల్లమ్మ దేవస్తానంకు పెయింటింగ్ వేపిచ్చిన ( జడ్ పి హెచ్ ఎస్ ) పిటి . సాన బాబు

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19



గాలిపెల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం రోజున జరిగే శ్రీ ముత్యాల ఎల్లమ్మ జాతర మహోత్సవ వేడుకల్లో భాగంగా ముత్యాల ఎల్లమ్మ తల్లి దేవాలయానికి జడ్ పి హెచ్ ఎస్ వ్యాయమ ఉపాధ్యాయులు సాన బాబు టూర్యాాణఊ పెయిటింగ్ వేపించడం జరిగింది... వారికి గాలిపెల్లి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదములు... తెలిపారు

## వనపర్తి డిపో గేట్ ముందు ధర్నా

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి (జూన్ 19)



వనపర్తి డిపో కార్యదర్శి ఎస్ నాగరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎన్నికలు వద్దు అంటూ ౦జేఏఖ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపో నందు గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో డిపో కార్మికులు పాల్గొనారు. అదేవిధంగా ఈనెల 24 వ తేదీన బస్సు భవనం వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె హనుమంతు ముదిరాజ్, చేపట్టిన అమరణ నిరాహార దీక్ష కార్యక్రమానికి డిపో నుండి యూనియన్లకు అతీతంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ నాగరాజ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన : సర్పంచ్ దున్నా. శ్రీనివాస్

నడిగూడెం, జూన్ 19 (మీడియా టుడే)-:



ప్రభుత్వం అంగన్వాడీ లను బలోపేతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నడిగూదెం మండల కేంద్రంలోని 3,4 అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు ఐసిడిఎస్ ద్వారా ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు.అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ విద్యార్థులకు గతంలో ప్రభుత్వాలు దుస్తులు పంపిణీ చేయలేదని ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు పంపిణీ చేయడంతో పాటు బలమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సవిత,స్వర్ణకుమారి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాబురావు, అమూల్య ఉపాధ్యాయులు నాగలక్ష్మి, ఆశ కార్యకర్త శ్రీలక్ష్మి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న పాన్ షాపులపై పోలీసుల ఏకకాల తనిఖీలు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19 :




మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న పాన్ షాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 99 పాన్ షాపులను పరిశీలించగా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు తదితర వస్తువులను విక్రయిస్తున్న వారిపై తనిఖీల సందర్భంగా పోలీసు స్టేషన్ల వారీగా, కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 కేసులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులు, వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు నమోదు చేశారు. మొత్తం 99 పాన్ షాపులను తనిఖీ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై 52 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. యువతను మాదకద్రవ్యాలు మరియు హానికరమైన పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని , చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉప్పల్‌లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ శిక్షణ ముగింపు

- అన్న-అక్క మెంటార్‌షిప్‌లో భాగంగా రెండు రోజుల కార్యక్రమం
- కోడ్‌మిత్ర వేదికపై విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ
- ప్రభుత్వ పాఠశాలల్లో బోధించనున్న కళాశాల విద్యార్థులు

ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):



ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఏఐ (కృత్రిమ మేధస్సు), డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. కళాశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్న-అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు శిక్షణ నిర్వహించారు.శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఏఐ ఆధారిత డిజిటల్ సాధనాలు, ఆన్‌లైన్ విద్యా వనరులు, స్మార్ట్ లెర్నింగ్ వేదికలు, ఆధునిక బోధనా విధానాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ కోడ్‌మిత్ర వేదికలోని డిజిటల్, ఏఐ ఆధారిత అంశాలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా అభ్యసించారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పోతు నారాయణ శిక్షణ బోధకుడిగా వ్యవహరించి విద్యార్థులకు ఏఐ, డిజిటల్ సాంకేతిక అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కళాశాల తరఫున ఆయనను సత్కరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పొందిన సాంకేతిక పరిజ్ఞానం సమాజానికి ఉపయోగపడేలా వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన విద్యార్థులు జూలై 1 నుంచి 15 రోజుల పాటు వారికి కేటాయించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అంశాలపై బోధించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ జేఎన్‌జీపీటీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో డాక్టర్ చి. సత్యనారాయణ, డాక్టర్ ఎస్. యమునా రాణి, డాక్టర్ వి. శ్రీనివాసరావు సమన్వయం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో పశుగ్రాస ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు

:పశుగ్రాసాలపై అవగాహన, విరివిగా సాగు, విత్తనాల సరఫరానే లక్ష్యం.

:డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్



కోదాడ, జూన్ 19 (మీడియా టుడే)-: పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ప్రాంగణంలో రైతుల అవగాహన కోసం పశుగ్రాస ప్రదర్శన క్షేత్రం ప్రారంభించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పాడి పశువుల పోషణలో 70 శాతం పైగా మేతకే ఖర్చవుతుందని, ఎండు గడ్డి ,దాణా తో పెట్టుబడి ఇంకా పెరుగుతుందని, అదే మేలు జాతి పశుగ్రాసాన్ని పెంచితే మేపు ఖర్చు తగ్గి పశు ఆరోగ్యం ఉత్పత్తి పెరిగి పాడి పోషణ లాభసాటిగా ఉంటుందని అన్నారు. ఈ విషయాలు నోటితో చెప్పడం కంటే కళ్లకు చూపిస్తూ వివరిస్తే సంపూర్ణ అవగాహన ఉంటుందనే ఆలోచనతో ప్రాంతీయ పశువైద్యశాలలో అందుబాటులో ఉన్న కొద్దిపాటి స్థలంలో పశు గ్రాస ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిత్యం వైద్యశాలను సందర్శించే రైతులు కంటికి కనిపించే ఈ పశుగ్రాసాన్ని చూసి అవగాహనతో వారు కూడా పెంచుకునే అవకాశం ఉందని అలా సందర్శించిన వారిలో 10 శాతం రైతులు గడ్డి పెంచినా అది మరెంతో మందికి ఊతమిస్తుందని, అలాంటి మార్పు తో విరివిగా పశుగ్రాసాల్ని సాగు చేయించి మేపు ఖర్చులు తగ్గించి పశుపోషణ లాభసాటిగా మార్చాలనే లక్ష్యమే ఈ పశు గ్రాస ప్రదర్శన క్షేత్ర ఏర్పాటు అన్నారు. ప్రస్తుతం బహువార్షిక పశుగ్రాసం హెడ్జ్ లుసర్న్ విత్తనాలు వేయడం జరిగిందని, క్రమేణా ఇతర రకాల గడ్డి కూడా పెంచి మునుముందు రైతులకు అవసరమైన విత్తనాలు, గడ్డి కణుపులు ఉచితంగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురం సురేంద్ర, సిబ్బంది సాయికృష్ణ, చంద్రకళ, కరుణ్, ప్రశాంత్, సాగర్ పాల్గొన్నారు

# రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- చిలుకనగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ
- ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి
- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నదే లక్ష్యం: పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి): చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకనగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరమేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి ముందు, అనంతరం గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకులు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడడమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యమని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబ వారసుడిగా రాహుల్ గాంధీ దేశానికి సేవ చేసే అవకాశం రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షుడు రామ్ చర్ల బలరాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్ గౌడ్, చిలుకనగర్ డివిజన్ ఇన్‌చార్జి ఆకిటి ఆగం రెడ్డి, మేడ్చల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు కొంపల్లి బాలరాజ్, టీ. రాజేష్ కుమార్, డీసీసీ కార్యవర్గ సభ్యుడు గండికోట గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, జనరల్ సెక్రటరీ నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు దండుగుల శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొయినుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసిసి మాజీ అధ్యక్షుడు భావి భారత ప్రధాని ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మీడియా టుడే వలిగొండ : 19 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శు క్రవారం రోజు ఏఐసిసి మాజీ అధ్యక్షులు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా భారత్ జూడో యాత్రను చేపట్టాడు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా 2002 సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభించి జమ్మూ కాశ్మీర్ వరకు 150 రోజులు 4080 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. సామాన్యుల సమస్యలపై పోరాడేందుకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందించడం ముఖ్య లక్ష్యంగా భారత్ జోడో న్యాయ యాత్ర ను మణిపూర్ నుంచి ముంబై వరకు 15 రాష్ట్రాలు 110 జిల్లాలు 6713 కిలోమీటర్లు నిర్వహించారు. నియంతల వికృత పాలనలో నలిగిపోతున్న దేశ ప్రజల కోసం ఒక్కడే పోరాడుతున్న ప్రజా నాయకుడు దేశ ఐక్యత కోసం అడుగులు వేస్తున్న భావి భారత ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు తరఫున 56వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి మాజీ ఎంపీపీ నూతిరమేష్ రాజ్ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉపసర్పంచ్ మలుగ మాధవి వేములకొండ సర్పంచ్ ఏర్పులవెంకటేశం డిసిసి కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ డిసిసి ఎగ్జిక్యూటివ్ మేంబర్ కుర్షిద్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం సత్తిరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి అనంతరెడ్డి తుమ్మల యుగంధర్ రెడ్డి పబ్బు సురేందర్ చిలుగూరి సత్తిరెడ్డి కాసుల వెంకన్న అయిటిపాముల రవి పల్సశీ సతీష్ గౌడ్ , ఉలిపే మల్లేశం, కొండూరు సాయి, ఎమ్మె మల్లేశం, ఉక్కుర్తి స్వామి, రేఖల ప్రభాకర్, బద్దం పవన్ కుమార్ రెడ్డి, మధు, మహమ్మద్ ఖాసిం, దండే మల్లికార్జున్, బండి నరసింహ, మలుగ నాగులు ఆదిమూలం సోమేశ్, బంగారు మహిపాల్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన - సరితమ్మ..



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 19) కాంగ్రెస్ పార్టీ యువతకు, ప్రజలకు స్ఫూర్తిదాయక నాయకుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గద్వాల కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల సహకార సమాఖ్య చైర్‌పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య కేక్ కటింగ్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ దేశ యువతకు ఉపాధి, అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని అన్నారు.యువతే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని ఆయన అన్నారు.ఉద్యోగ నియామక పరీక్షలలో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాలు రావాలంటే విధానాల్లో మార్పు రావాలి అని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చే భారతదేశ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ మరింత ప్రజాసేవ చేసేందుకు బావి భారత ప్రధానమంత్రి కావాలని సరితమ్మ అన్నారు బీజేపీ ప్రభుత్వం కొద్దిమంది పెత్తందారులను ప్రోత్సహించే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.సాధారణ ప్రజలు, రైతులు,యువత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడ ుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీకి దీర్ఘాయుష్షు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుతూ పార్టీ శ్రేణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి డి.ఆర్.శ్రీధర్ ఎల్లప్ప,సర్పంచ్ నిత్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, సద్దనోముపల్లి గోపాల్, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు అచ్చన్న గౌడ్,కృష్ణయ్య గౌడ్, సతీష్ యాదవ్ తిమోతి రాజారెడ్డి,తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఆంకాలజీ చికిత్స చేసి రోగి ప్రాణాలను కాపాడిన మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ వైద్యబృందం

మిర్యాలగూడ, జూన్ 19 (మీడియా టుడే):




మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ మలక్పేట్ నిపుణులు కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా అనేది రక్త క్యాన్సర్‌లో ఒక రకం, చాలా వేగంగా కొన్ని రోజులు లేదా వారాల్లోనే ప్రాణాపాయకర స్థితికి చేరుతుంది. చికిత్స ఆలస్యం అయితే ఈ అసాధారణ కణాలు రక్తం ద్వారా ఇతర అవయవాలకు వ్యాపించి, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, నియంత్రించలేని రక్తస్రావం, అవయవ వైఫల్యం కలిగించవచ్చు అన్నారు. ఎఎమ్ఎల్ తో బాధపడుతున్న మిర్యాలగూడకు చెందిన 34 సంవత్సరాల యువకుడికి విజయవంతంగా చికిత్స చేసి రోగి ప్రాణాలను కాపాడారని తెలిపారు. ఆసుపత్రికి చేరేసరికి ఆయన పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని, వైద్యులు వెంటనే ఇది సాధారణ వ్యాధి కాదని, ఆక్యూట్ మైలోయిడ్ లుకీమియా అనే వేగంగా పెరుగుతున్న రక్త క్యాన్సర్ అని గుర్తించారు. అత్యవసర పరిస్థితిలో, యశోదా హాస్పిటల్ మలక్‌పేట్‌లోని నిపుణులైన ఆంకాలజీ బృందం సకాలంలో రోగిని ద్రవాలు, యాంటీబయోటిక్స్, రక్త మార్పిడి ద్వారా స్థిరపరిచిన తర్వాత, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి ఇండక్షన్ కీమోథెరపీ ప్రారంభించారని తెలిపారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ, కేర్ వల్ల ఇన్ఫెక్షన్లు నియంత్రించబడ్డాయని పేర్కొన్నారు. అత్యంత ప్రమాదకరమైన లుకీమియా కేసు, ఫెబ్రైల్ న్యూట్రోపీనియా, ఎమ్ఆర్డి పాజిటివిటీ వంటి క్లిష్టతలున్నప్పటికీ, సకాలంలో చేసిన ఇండక్షన్ కీమోథెరపీ వల్ల కన్సాలిడేషన్ ద్వారా రిమిషన్ సాధించగలిగామని అన్నారు. నిరంతర పర్యవేక్షణ, సపోర్టివ్ కేర్ కీలకం అయ్యాయి. అత్యాధునిక ఆంకాలజీ మౌలిక సదుపాయాలు, ఆధునిక నిర్ధారణ సాంకేతికతతో ఎఎమ్ఎల్ వంటి అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయకరమైన రక్త క్యాన్సర్ కేసులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సకాలంలో కీమోథెరపీ ప్రోటోకాల్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, రక్త మార్పిడి సదుపాయాలు, నిరంతర పర్యవేక్షణ కీలకమని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, వాసు కిరణ్ రెడ్డి తెలిపారు.

## ఏటూరునాగరంలో ఘనంగా 'గోపాల గోశాల' ప్రారంభంగోరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు

**సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ప్రారంభించిన సర్పంచ్**



**ములుగు జిల్లా ఏటూరునాగరం జూన్ 19(మీడియా టుడే)**
గోమాత సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. ఏటూరునాగరం స్థానిక పరిధిలో నూతనంగా నిర్మించిన 'గోపాల గోశాల'ను శుక్రవారం ఆమె సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. గోవుకు పూజలు చేసి గ్రాసమును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. గోరక్షణ మరియు గోసేవకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, గోమాతలను సంరక్షించుకోవడం మన అందరి సామాజిక, ధార్మిక బాధ్యత అని పేర్కొన్నారు. మూగజీవాలైన గోవుల సంరక్షణ కోసం, వాటికి సురక్షితమైన ఆశ్రయం కల్పించాలనే సత్సంకల్పంతో ఈ గోశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ గోశాలను మరింత ముందుకు తీసుకెళ్లి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. గోరక్షణ కోసం స్థానికులు, భక్తులు పెద్ద ఎత్తున మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. ఈ విశేష కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, కాకులమర్రి ప్రదీప్ రావు, ఉప సర్పంచ్ ఎల్లయ్య, తాడూరి రఘు, వలి బాబా, బాబా, చంద్రబాబు, జాడి బోజరావు, కొండాయి చిన్ని, గండేపల్లి నరసయ్య, ముస్తఫా, స్థానిక వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం త్వరగా పూర్తి చేయాలి

**ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలి.**

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గద్వాల ఎమ్మెల్యే**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూన్ 19)**
గద్వాల జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ సమావేశంలో పాల్గొన్నారు.నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ఆలస్యం కావడంపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రెవిన్యూ,సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిపి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలన్నారు. గట్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్, సమాంతర కాలువల నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణ వేగవంతం కావాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీలలో పెండింగ్ లో ఉన్న 541 ఎకరాల్లో గత 15 రోజుల్లో 56 ఎకరాలకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇచ్చినందున మిగిలిన భూసేకరణ కూడా చేపట్టాలన్నారు.మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా వేగవంతం చేయాలన్నారు. భూ సేకరణకు సంబంధించి ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే సంబంధిత గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రాజెక్టుల ఆవశ్యకత, ప్రభుత్వ అవసరాల గురించి వివరించి ఒప్పించాలన్నారు. ప్రతి శుక్రవారం జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు భూసేకరణ విషయంలో ఎప్పటికప్పుడు పురోగతిని సాధించి నివేదికలు సమర్పించాలన్నారు. ఆయా మండలాల వారీగా వివిధ గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పై సంబంధిత మండలాల అధికారులకు క్షుణ్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఇతర ఇంజనీర్లు, ఆయా మండలాల తహసిల్దార్ లు, సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**తెల్లాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 19 :**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం కోసం అతి త్వరలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున ప్రతి కార్మికుడు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీ పాల్ రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

**అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( జూన్ 19 )**
ఈ నెల 21వ తేదీ జరగనున్న నీట్ - 2026 పునః పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జరిగిన నీట్ పరీక్షల్లో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం ఈనెల 21వ తేదీన ఇట్టి పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్ష నిర్వహణ కోసం ఒక కో-ఆర్డినేటర్, నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు అబ్జర్వర్లు, 80 మంది ఇన్విజిలేటర్లు నియమించినట్లు వెల్లడించారు.అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక్కో తహసీల్దార్‌ను లైజన్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.భద్రతా పరంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఎస్సై,ఇద్దరు పురుష కానిస్టేబుళు ,,ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను విధుల్లో నియమించినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్టుకార్డ్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు. ఆధార్ కార్డు,పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు,బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని తెలిపారు.నీట్ పరీక్షకు సంబంధించిన ఏదైనా సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు 7702697697 - 8309470647 - 9848897759 నంబర్లను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# చిద్రుప్పలో అర్జవా ఫార్మ్స్ అక్రమాల బండారం

**నాలాలు కబ్జా చేసి ఫార్మ్ ల్యాండ్స్ దందా- చిద్రుప్పలో అర్జవా ఫార్మ్స్ ఆగడాలు**

**అనుమతులు లేకుండానే ప్లాట్ల అమ్మకాలు - కాలువలపై రోడ్లు వేసి వెంచర్ ఏర్పాటు**

**గజం రూ.15 వేల రూపాయలు - ఋజ్రా, నవీణూ అనుమతులు లేకపోయినా జోరుగా అమ్మకాలు**

**పంచాయతీ కార్యదర్శి సుభాష్‌పై తీవ్ర ఆరోపణలు - రాజకీయ అండతోనే సాగుతున్న భూ దందా..?**

**అక్రమ వెంచర్ పై విచారణకు డిమాండ్**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,జూన్ 19.**
సంగారెడ్డి జిల్లా కంది మండలం చిద్రుప్ప గ్రామ పరిధిలో "అర్జవా ఫార్మ్స్" పేరుతో సాగుతున్న భూ వ్యాపారాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ భూములను "ఫార్మ్ ల్యాండ్స్" పేరుతో వెంచర్లుగా మార్చి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలాలు, కాలువలను సైతం కబ్జా చేసి రోడ్లు వేసి ప్లాట్లుగా మార్చుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. సహజ నీటి మార్గాలను మూసివేయడంతో వర్షాకాలంలో గ్రామానికి ముంపు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన.సర్వే నంబర్లు 81, 82, 83, 84, 85, 87/1/2, 145, 146, 121, 122, 123, 125 పరిధిలో భారీగా ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం. గజానికి.15 వేలకుపైగా అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నారు ఎలాంటి ఋజ్రా, నవీణూ లేదా సంబంధిత శాఖల పూర్తి అనుమతులు లేకుండానే అంతర్గత రోడ్లు నిర్మించడం, ప్లాట్లుగా విభజించడం, భారీగా ప్రచారం నిర్వహించడం జరుగుతున్నప్పటికీ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి సుభాష్‌తో పాటు మరికొందరు అధికారులు భూ కబ్జాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలు, వెంచర్లపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు.

**పంచాయతీ కార్యదర్శి సుభాష్ :-**
"మాకు సెటిల్‌మెంట్ అయింది... మీరు కూడా చేసుకోండి" అంటూ బాధ్యతారహిత వ్యాఖ్యలు చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు గ్రామంలో తీవ్ర చర్చనియాఅంశం గా మారింది..అక్రమ వెంచర్ల కారణంగా భవిష్యత్తులో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం, నాలాలు, కాలువలు ఆక్రమించడంతో పర్యావరణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది..పంచాయతీ రాజ్ కార్యదర్శి సుభాష్ లాంటి కొద్దీ మంది ఉన్నత స్థాయి అధికారులు ను కూడా బదనాం చేసే విధంగా అయన వ్యావహార శైలి ఉంది. ఈ వ్యవహారంపై రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , జిల్లా అధికారులు వెంటనే సంయుక్తంగా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమాలకు సహకరించిన పంచాయతీ కార్యదర్శి సుభాష్ ను సస్పెండ్ చేసి పూర్తి స్థాయి విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కేంద్రంలో 2029లో ప్రధానమంత్రి రాహుల్ గాంధీ

## సర్పంచి పాలకి సురేష్




**కోదాడ, జూన్ 19 (మీడియా టుడే)–:**
కేంద్రంలో 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పీఠాన్ని అదేసిస్తాడని సర్పంచ్ వాళ్లకు సురేష్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచి పాలకు సురేష్ పాల్గొని జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ( పజాసేవనే పరమావధిగా భావిస్తూ కోట్లాది మంది గుండెల్లో రాహుల్ గాంధీ స్థానం సంపాదించారని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశాన్ని కలిపి, ద్వేషం కాదు ప్రేమే అని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు ఆయన అని అన్నారు. రాజీవ్ గాంధీ కలలు కన్న 21వ శతాబ్దపు భారత్ ను వాస్తవం చేసే దిశగా రాహుల్ గాంధీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కుల, మత ప్రాంతాలకు అతీతంగా ప్రతి భారతీయుడి గొంతుకగా నిలిచి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న ధీశాలి ఆయన అని అన్నారు. కాబోయే ప్రధానిగా దేశ యువతకు ఆశాజ్యోతిలా, రైతులకు, కార్మికులకు, మహిళలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ జన్మదిన శుభసందర్భంగా రాహుల్ గాంధీ దీర్ఘాయుష్మాన్భవ అని కోరుకుంటూ,మి నాయకత్వంలో భారత్ మరింత ఎత్తుకు ఎదగాలనిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ కౌన్సిలర్ ఏసుపాదం, మైనార్టీనాయకులు బాజాన్, ఉత్తమ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి చినకోటయ్య, షేక్ ఖలీల్, వేనేపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో జి . జలంధర్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ : 19**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బంగారం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి శుక్రవారం రోజు సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించిన ఆయన, లబ్ధిదారులు మరియు మేస్త్రీలు నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి వారం స్థితిగతులను సమీక్షించి నివేదించాలని ఆదేశించారు. అనంతరం శుక్రవారం నిర్వహించే "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని పారిశుధ్యం మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో నిల్వ ఉన్న మురుగు నీటి ప్రాంతాలు మరియు దోమల వ్యాప్తికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడం జరిగిందని నిర్ధారించారు. దోమల పెరుగుదలను నివారించి, వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామంలో అవసరమైన మందులు మరియు వైద్య సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఎక్కడ డెంగ్యూ మరియు ఇతర ఆరోగ్య సమస్యలు లేవు అని నిర్ధారించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ ప్రేమలత తో పాటు గ్రామ సర్పంచ్ మహమ్మద్ సలేహా నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని, హెల్త్ సబ్ సెంటర్ వైద్య బృందం, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌పై సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి రౌండ్ టేబుల్ సమావేశం

**- ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదు**

**- ఎన్నికల సంఘం జాగ్రత్తగా వ్యవహరించాలని నాయకుల సూచన**

**-హిమాయత్‌నగర్ మఖ్దూమ్ భవన్‌లో సమావేశం**




**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునర్విమర్శ (ఎస్ఐఆర్) అంశంపై సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ మఖ్దూమ్ భవన్‌లో గల సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రముఖ మేధావి ప్రొఫెసర్ హరగోపాల్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎంపీ మల్లు రవి, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర సచివర్గ సభ్యుడు అబ్బాస్, సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నర్సింహా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులు దెబ్బతినకుండా ఎన్నికల సంఘం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు."ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకూడదు. ఇదే ప్రజాస్వామ్యపు మౌలిక స్ఫూర్తి" అని సమావేశం అభిప్రాయపడింది.ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ వామపక్ష పార్టీల నాయకులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సాగు పెట్టుబడికి రైతు భరోసాను వెంటనే అందించాలి

**-విత్తనాలు ఎరువుల ధరల పెరుగుదలపై రైతు సంఘం జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ధర్నాలను జయప్రదం చేయండి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ పిలుపు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్19:** భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సాగు పెట్టుబడికి రైతాంగానికి రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు గతంలో రైతు భరోసాని ఒక పంట సీజన్ ఎగ్గొట్టిందని ఇప్పటికే అనేక మంది రైతులకు రైతు భరోసా రాక ప్రైవేటు వడ్డీ షావుకారుల వద్ద అప్పులు తెచ్చి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతాంగానికి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం వలన ఇప్పటి రుణమాఫీ అమలు కానీ రైతులు అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే పూర్తిస్థాయిలో అర్హులైన అందరికీ రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎమ్మెస్ పి కనీస మద్దతు ధరలను నామమాత్రంగా ప్రకటించి చేతులు దులుపుకుందని కానీ మరోపక్క వందలాది రూపాయలు ఎరువులు పురుగుమందులు రసాయనాలకు దారులు పెంచిందని రైతాంగం పైన వేలాది రూపాయల భారాన్ని మోపిందని తక్షణమే పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, ఎంఎస్పి కనీస మద్దతు ధరలను అన్ని పంటలకు సవరించి ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భరోసా, రుణమాఫీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 26 వ తేదీ వరకు పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, కందాడి సత్తిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఏదునూరి మల్లేశం, చౌటుప్పల్ సింగల్ విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, కందుల మల్లారెడ్డి, కొమ్ము మల్లేశం, బొమ్మ గాని శంకరయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు ఎరుకల భాగ్యమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎరుకల శ్రీకాంత్ గౌడ్ మాతృమూర్తి ఎరుకల భాగ్యమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా మండల,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ బస్సులను పూర్తిస్థాయిలో ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలి

**-ప్రైవేట్ స్కూల్ బస్సులో సిట్టింగ్ పరిమితి మించి అధిక సంఖ్యలో విద్యార్థిని తరలించే విద్యా సంస్థల బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**-ఖమ్మం జిల్లా ఆర్టీవో రవాణా శాఖ అధికారి కి వినతి పత్రం అందజేసిన పిడిఎసు యు ఖమ్మం జిల్లా నాయకులు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జూన్ 15 నుండి విద్యాసంస్థలు పున ప్రారంభం అయినవి. ఈ సందర్భంగా ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను వారిని ఇంటికి నుండి పాఠశాల వరకు తరలించే విద్యార్థుల స్కూల్ బస్సులను పూర్తిస్థాయిలో ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని. భద్రత ప్రమాణాలు పాటిస్తూ బస్సులు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని. పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పారపు.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఖమ్మం జిల్లా ఆర్టీవో కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ కి వింత పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల స్కూల్ బస్సులను పూర్తిస్థాయిలో ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించి. అనుమతులు లేని, ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘించి నడుపుతున్న స్కూల్ బస్సుల పైన కఠినమైన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని వారు కోరారు. గతంలో ఫిట్నెస్ లేని బస్సుల వల్ల అనేక సంఖ్యలో బస్ యాక్సిడెంట్లకు గురయ్యాయని వారు గుర్తు చేశారు.. విద్యార్థుల తరలిస్తున్న బస్సులపై నిర్లక్ష్యం వహిస్తే వారిని తరలించే సందర్భంలో ఏదైనా జరగరానిది జరిగితే విద్యార్థులు నష్టానికి గురవుతారని వారు తెలిపారు.. అదేవిధంగా సిట్టింగ్ పరిమితికి మించి విద్యార్థుల్ని తరలిస్తున్న బస్సులను గుర్తించి వాటిపైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. స్కూల్ బస్సులో ఫిట్నెస్ విషయంలో ఆ బస్సుల యొక్క బ్రేక్స్, టైర్స్, ఎమర్జెన్సీ డోర్ ఓపెనింగ్, అదేవిధంగా ఎమర్జెన్సీ మెడికల్ కిట్ ఇటువంటి సంబంధించిన విషయంలో పూర్తిస్థాయిలో పరివేక్షించాలి.. విద్యార్థుల ప్రయాణిస్తున్న ఆ స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను అవగాహనను కల్పించాలి. స్కూల్ బస్ నడిపే డ్రైవర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నడిపితే పూర్తి స్థాయిలో యాజమాన్యం, డ్రైవర్ బాధ్యత వహిస్తారని ఆర్టీవో అవగాహన కల్పించాలి. భద్రత ప్రమాణాలు పాటిస్తున్న స్కూల్ బస్సుల కు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సందీప్, హరి, ప్రణవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## భైంసా లో పోలీసులు నిర్బంధ తనిఖీలు





**భైంసా జూన్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** శుక్రవారం ఉదయం భైంసా పట్టణంలోని శాస్త్రి నగర్ లో ముగ్గురు ఎస్సైలు,38 మంది పోలీస్ సిబ్బంది కలసి పోలీసులు నిర్బంధ తనిఖీలునిర్వహించారు.ప్రతి ఇంట్లో విస్తృత తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 112 ద్విచక్ర వాహనాలు 4ఆటోలు, ఐదు కార్లు మొత్తం 121 వాహనాలు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని భైంసా ఏఎస్పీ సాయికిరణ్సూచించారు.పట్టణంలో నూతన వ్యక్తులు, అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని చెప్పారు.అదేవిధంగా వాహనాలను మైనర్లకు ఇవ్వొద్దని వారికి ఇచ్చినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయన్నారు.దీనివల్ల మైనర్తోపాటు వాహన యజమానిపై కూడా కేసులు నమోదు అవుతాయని తెలిపారు. కేసుల కారణంగా వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వెల్లడించారు.ప్రజలు చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉంచేందుకు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు వారు అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో పురోగతి కనిపించాలి

**సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరాలి**

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్**




**ములుగు కలెక్టరేట్ జూన్19(మీడియా టుడే)**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో పనిచేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రాధాబాయి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా పోలీసు అధికారి సుధీర్ రామ్నాద్ కేకన్, అటవీ శాఖ జిల్లా అధికారి వికాస్ మీనా, దిశా కమిటీ సభ్యులు పూర్ణచందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించి, పనుల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో గిరిజన ప్రాంతాలలో వైద్య శిక్షణ శిబిరాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.సమగ్ర శిక్ష కార్యక్రమం, మధ్యాహ్న భోజన పథకం అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్లైన్ విధానం ద్వారానే ఎరువుల కొనుగోలు, అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, బ్లాక్ మార్కెట్పై కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గుచూపేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ములుగు, ఏటూరునాగారం ప్రాంతాలలో రింగ్ రోడ్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పనుల జాబితాను రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై దిశా సమావేశంలో సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ఆరోగ్య శాఖలో ఓపీ సేవలు, మందుల లభ్యత, వైద్య పరికరాల అందుబాటు, పాఠశాలలు పునఃప్రారంభం నేపథ్యంలో విద్యాశాఖ చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.సమావేశానికి హాజరైన మహిళా కమిషన్ సభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అధికారులు, సమన్వయంతో సహకరించారని, జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే దిశగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా సమావేశం నిర్వహిస్తూ అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్ష కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రవికుమార్, ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నీట్ యూజీ-2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్గొండ, జూన్ 19 (మీడియా టుడే):**
**జూన్ 21**న నిర్వహించనున్న నీట్ యూజీ-2026 రీ ఎగ్జామినేషన్ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నీట్ రీ ఎగ్జామినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆదేశాల మేరకు నీట్ యుజి-2026 రీ ఎగ్జామినేషన్ ను జూన్ 21 న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5:15 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో నిర్వహించిన నీట్ తో పోలిస్తే ఈ విడత నిర్వహించనున్న నీట్ పరీక్షలో వచ్చిన మార్పులు తెలియజేస్తూ అభ్యర్థులకు ఈ విడత 15 నిమిషాలు అదనపు సమయం ఇచ్చారని, అలాగే దివ్యాంగులకు 65 నిమిషాలు అదనపు టైము ఇవ్వబడుతుందని తెలిపారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా అన్ని సెంటర్లకు సిఆర్పిఎఫ్ బలగాలను కేటాయించారు. నల్గొండ కు 15 మందిని కేటాయించగా, మొత్తం 7 కేంద్రాలు ఉండగా కేంద్రానికి ఇద్దరు చొప్పున నియమించడం జరిగిందనీ అన్నారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేస్తూ... అభ్యర్థులు ఒక రోజు ముందుగానే పరీక్ష కేంద్రానికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ అన్ని వివరాలు చూసుకోవాలి. తిరిగి నిర్వహిస్తున్న నీట్ పరీక్ష కొత్త అడ్మిట్ కార్డు ను డౌన్లోడ్ చేసుకోవాలి. అడ్మిట్ కార్డు తో పాటు, పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. పాత అడ్మిట్ కార్డు చెల్లదు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తడిచిపోకుండా పారదర్శకంగా కనిపించే కవర్లో పెట్టుకుని రావాలి. అధికారులకు సూచనలు.. పరీక్ష నిర్వహించే 21వ తేదీ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలి. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలి. అలాగే ప్రతి కేంద్రం వద్ద తనిఖీ జాగ్రత్తగా నిర్వహించాలి. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సీసీ కెమెరాలు, జామర్లు అన్ని ఏర్పాట్లను ముందే చేయాలి. నల్గొండ జిల్లాలో 7 కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది. 4 రూట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిరూట్ కు సెక్టోరియల్ మెజిస్ట్రేట్ కూడా ఉంటారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహణలో ఉన్న సీరియస్ ను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ప్రతి కేంద్రం పైన ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇదివరకే నీట్ కు సంబంధించిన మెటీరియల్ అంతటిని ఆయా కేంద్రాలకు చేరుకునే విధంగా జిల్లాకు రావడం జరిగింది. సంబంధిత తహసిల్దారులు ముఖ్యంగా నల్గొండ, నార్కెట్ పల్లి తహసిల్దార్లు ఆయా



కేంద్రాలకు కేటాయించిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముందుగానే కేంద్రాలను సందర్శించి పరీక్ష రోజున పరీక్ష కేంద్రం లో బయట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ ద్వారా పరీక్ష కేంద్రాలకు బస్సులు ఏర్పాటు చేయాలి. ఈ విషయాన్ని ముందుగానే అభ్యర్థులందరికీ తెలిసేలా చేయాలి. ముఖ్యంగా ఈ విడత నీట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి చార్జీలు లేకుండా ప్రభుత్వం బస్సు సౌకర్యాన్ని కల్పించనుంది. అయితే అభ్యర్థితో పాటు, వచ్చే తల్లిదండ్రులు, లేదా సంరక్షకులు చార్జీలు యధావిధిగా చెల్లించవలసి ఉంటుంది. ఆర్టీసీ ద్వారా బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీవో ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్లేలా ఆటోలు కూడా ఏర్పాటు చేయాలి. డిపో మేనేజర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. అభ్యర్థితో పాటు, పరీక్ష కేంద్రంలోకి ఎవరిని అనుమతించకూడదు. తల్లిదండ్రులకు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు. మధ్యాహ్నం 1:30 తర్వాత ఎట్టి పరిస్థితులలో పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించడం జరగదు. పరీక్ష కేంద్రం వెలుపల అభ్యర్థులు పాటించవలసిన సూచనలపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్ ప్రతికేంద్రంలో ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తక్షణమే తెలియజేయాలి. ఈ సమీక్ష సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ దశరథ్, జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుసింధర్ రావు, నీట్ ఎగ్జామినేషన్ కన్వీనర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డిఎస్పి శివరామిరెడ్డి, సంబంధిత అధికారులు హాజరయ్యారు.


# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి**

**రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్**

**వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి.**





**ములుగు కలెక్టరేట్ జూన్19( మీడియా టుడే)**
భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని,సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని,రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుండి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు.జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 19**
:డెంగ్యూ మలేరియా లాంటి వాటిని నియంత్రించే వరకు సమిష్టిగా అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో డెంగ్యూ మలేరియా ఫైలేరియా వ్యాధులను నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపైవిస్తృతంగా చర్చించారు ,ముఖ్యంగా దోమల నివారణ కు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని మునిసిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటి తొలగింపు ,యాంటీ లార్వా చర్యలు, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ ను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఇంటికి ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు వినియోగంపై అవగాహన కల్పించాలని



సూచించారు .ఈ నెల 28 ,29 ,30 తేదీలలో నిర్వహించుచున్న పల్స్ పోలియో ప్రోగ్రామ్ను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ,ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో సమన్వయం చేసుకొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు మాత శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గర్భిణీల ఎర్లీ రిజిస్ట్రేషన్, కనీసం నాలుగుఏఎన్సీ చెకప్స్ హైరిస్ ప్రెగ్నెన్సీ లను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాణి, మెడికల్ ఆఫీసర్లు ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్, సూపర్వైజర్లు ఏఎన్ఎం,డీఈఓ లుతదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం, జూన్20, 2026

## నడిగూడెంలో ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ జన్మదిన వేడుకలు



**నడిగూడెం, జూన్ 19(మీడియా టుడే)–:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మండల పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఈ దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయుటకు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, బృందావనపురం సర్పంచులు దున్నా శ్రీనివాస్,కంభంపాటి సరిత చైతన్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,మొక్క బిక్షపతి,దున్న లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని గోపీనాథ్, కత్తి విజయ్, కాసాని శివకృష్ణ, శ్రీరాముల శ్రీనివాస్,

## పాఠశాలలో నీటి సమస్య ను పరిష్కారణ చేసిన సర్పంచ్

**నడిగూడెం,జూన్19(మీడియా టుడే)–:**



నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామ పాఠ శాలలో నీటి సమస్య వలన విధ్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య ను స్థానిక సర్పంచ్ సరోజినీ రంగయ్య ద్రుష్టి కి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి అందుబాటులో ఉన్న ఆంజనేయ స్వామి గుడి ఆవరణశీ లోఉన్నటువంటి బోర్ ద్వారా నీటి ని అధించి పాఠ శాలలో ఉన్న నీటి సమస్య కు పరిష్కారం చేశారు. గ్రామం లో రెండు వీధుల్లో నీటి ఎద్దడిడి ఉందని తెలుసుకొని నీటి కొరత ను పూర్తి చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్స్ గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లోతనిఖీలు



**భూపాలపల్లి మీడియా టుడే జూన్ 19:** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం గురువారం శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ,డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ దేవేందర్, డెమో శ్రీదేవి తనిఖీలు చేపట్టారు కిరణ్ హాస్పిటల్,యోదా హాస్పిటల్,మేద హాస్పిటల్,స్మార్ట్ కేర్ ,శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్, తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పటల్ వారుఫైర్ ,పొల్యూషన్ బయోమెడికల్ వేస్ట్ ,సర్టిఫికెట్ ధరల పట్టిక మొదలగునవి తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ జిల్లాలో 44 ఆసుపత్రులు రిజిస్టర్ అయి ఉన్నాయి అని తెలిపారు.అన్ని ఆసుపత్రులు విధిగా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## 'ఆశ' స్కీమ్ ప్యానెల్ న్యాయవాదులుగా గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ నియామకం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 19(మీడియా టుడే):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న 'ఆశ' స్కీమ్‌లో ప్యానెల్ న్యాయవాదులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత నియమించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాధిత బాలికలకు అవసరమైన సహాయం అందించడం, న్యాయ పరిరక్షణ కల్పించడం, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు తీసుకునేందుకు తమ సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుని నియామకం

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 19:**



గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి నియామక ఉత్తర్వులను బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి వారిని నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగినది బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడకు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది వారికి ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబిసి జిల్లా నాయకులు జెనిగలశ్రీనివాస్ గౌడ్ , జిల్లా కౌన్సిలింగ్ నెంబరు నర్సింగ్ అంజయ్య ,జిల్లా నాయకులు రావుల ఆంజనేయులు గౌడ్ , మండల సీనియరూ నాయకులు తాళ్ల నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, తెలగొర్ల వీరబాబు, అనంత్ వెంకటేశ్వర్లు, మామిడి సత్యనారాయణ, సీనియర్ నాయకులు గుగులోతు రాజు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ -మెసా ఆధ్వర్యంలో సయ్యద్ రహమాన్ కి ఘన సత్కారం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా మైనారిటీ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పని చేసి ది.31.05.2026 న పదవి విరమణ పొందిన సయ్యద్ రహమాన్ కి ఈ రోజు తెలంగాణ ఎస్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్అసోసియేషన్ ఖమ్మం జిల్లా తరపునుచి ఘనంగా పూల మాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్విస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అస్లం ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిలాని సయ్యద్, వర్కింగ్ ప్రెసిడెంట్ హాసన్ పాషా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా ట్రెజరర్ రహీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సైదులు, హబీబ్,సాధిక్, అఫ్జల్ పాషా, షకీల్, రహమాన్ యాకూబ్ పాషా, యూసఫ్ పాషా, బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారులతో పాటు ఉద్యమ జర్నలిస్టులను కూడా గుర్తించాలి

### తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు



**మీడియా టుడే, జూన్19/ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ కారులతో పాటు ఉద్యమ జర్నలిస్టులను కూడా గుర్తించాలని ప్రభుత్వాన్ని గడ్డం నాగరాజు ఒక ప్రకటనలో కోరారు . యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల తుక్కాపురం గ్రామంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ సభ్యులను నియమించిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున విన్నపం తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి ప్రభుత్వం ఏమి అందిస్తుందో వాటినే ఉద్యమ జర్నలిస్టులకు కూడా అందజేయాలని కోరారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని అన్నారు . ఉద్యమ సమయంలో కడుపు నిండా తినక , కంటి నిండా నిద్ర పోక , వార్త సేకరణలో భాగంగా నిరంతరం ఉద్యమ కారులతోనే ప్రయాణం చేసిన జర్నలిస్టులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని , తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవ రావుని , కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ ని , ప్రభుత్వ విప్ శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్ ని , శాసన మండలి సభ్యులు కోదండరాంని ,మాజీ శాసన మండలి సభ్యులు రాములు నాయక్ ని , మోతె శోభన్ రెడ్డి లను కోరారు .

## నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన చేపట్టిన మిర్యాలగూడ

## మున్సిపల్ నక్ష సర్వే 50 శాతం పూర్తి: జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ, జూన్ 19 (మీడియా టుడే):** నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన చేపట్టిన మిర్యాలగూడ మున్సిపల్ నక్ష సర్వే 50 శాతం పూర్తి అయిందని, డేటా ఎంట్రీ 10 శాతం పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర సీసీఎల్ఏ లోకేష్ కుమార్ కు తెలిపారు. 32వార్డులో 1552 ప్రాపర్టీస్ వివరాలు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. శుక్రవారం రాష్ట్ర సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్లతో నక్ష సర్వే తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తినందున సర్వే ఆలస్యం అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లు సర్వేకు సంబంధించి సమ్మతి ఇచ్చినందున జూన్ 20 లోగా వారి నుండి సమ్మతి తీసుకొని గజిట్ నోటిఫికేషన్ ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ నక్ష సర్వే కి సంబంధించి సర్వే వేగవంతం చేయాలని, సర్వే కు సంబంధించిన సామాగ్రినంతటిని సిఎస్ఆర్ కింద సమకూర్చుకోవాలని తెలిపారు. సాదా బైనామ కు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నెలాఖరు లోపు పరిష్కరించాలని, అలాగే రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిష్కరించాలన్నారు. భూ భారతి కింద 85 వేల వరకు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించడం పై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని చెప్పారు. నల్గొండ జిల్లా పెద్ద జిల్లా అయినందున నక్ష, సర్వే, సాదబైనామ, రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.





# చినుకు పడిందంటే అంధకారంలోకి జీడిపల్లి

**-కొన్ని సంవత్సరాలుగా తీరని విద్యుత్ సమస్య**

**నరకయాతన అనుభవిస్తున్న జీడిపల్లి గ్రామ ప్రజలు**

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూన్ 19** కల్వకుర్తి మండలంజీడిపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జీడిపల్లి గ్రామంలో ప్రజలుప్రజలునిద్ర పోవాలంటే కరెంటు ఎప్పుడు వస్తుందా అని తెల్లారే వరకు వేచి చూడాల్సిందే,గ్రామ ప్రజలు విద్యుత్ సమస్యతో అల్లాడుతున్నారు.గ్రామంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులు,వృద్ధులు, అనారోగ్యం పాలైన వారు చెమటలు కక్కుతూ ప్రతిరోజు కంటి నిండా నిద్ర లేక నరకయాతన అనుభవిస్తున్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని దుస్థితిలో జీడిపల్లి గ్రామ ప్రజలు ఉన్నారు.చిన్న సమస్య కూడా పెద్ద ఇబ్బందిగా మారుతోందని వాపోతున్నారు.రోజుకు పదిసార్లకుపైగా విద్యుత్ సరఫరానిలిచిపోవడం, రాత్రి వేళల్లోగంటలతరబడి కరెంటులేకపోవడం వల్ల ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిన్నపాటి వర్షం కురిసినా రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం పరిపాటిగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు.గత మూడు రోజులనుండి రాత్రి వేళలో కరెంటు ఎలాంటిగాలివాన రాకుండా పూర్తిగా బంద్ అవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులనుసంప్రదిస్తే ప్రకృతి వైపరీత్యాలను సాకుగాచూపుతూ బాధ్యత నుంచి!తప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిగ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలను చీకట్లలో నెట్టేసి అధికారులు మౌనంగా ఉండడం తగదని వారు హెచ్చరిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ విద్యుత్ సమస్యతో గ్రామస్తులు సతమవుతమవుతున్నకూడా విద్యుత్ శాఖసిబ్బంది తూతూ మంత్రంగాచర్యలు చేపడుతూచేతులు దులుపుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలేవర్షాకాలం గ్రామస్తులు గాలి వానలకు విష సర్పాలు సంచరిస్తూ ఉంటాయి. దీంతోవిష సర్పాలతో గ్రామస్తులు ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం ఉందనిగ్రామప్రజల ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో విద్యుత్ వైర్లదగ్గరసమస్యఉన్నచోట చెట్లు ఉండటంతో వాటిని తొలగించేందుకు గ్రామంలో ఉదయం వేళ కరెంటుకోతలువిధిస్తుండేవారు. ఎండాకాలంలో చెట్లు తొలగించగా పోవడంతో కొన్నిచోట్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయిఅన్న వినికిడి గ్రామంలో వినిపిస్తుంది.జీడిపల్లి గ్రామానికి సంబంధించిన విద్యుత్ అధికారులను విద్యుత్తు లేదు అని గ్రామస్తులు సంప్రదిస్తే ఫీడర్ ట్రిప్ అయింది అని మాటలు చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. అవసరాలు విజయం సిబ్బంది కూడా గ్రామంలో సరిగా విధులు నిర్వహిస్తుండక పోవడం కూడా ఒక కారణమని చెప్పవచ్చని ప్రజలు అంటున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు విద్యుత్ సిబ్బంది నిద్రమత్తు వీడి జీడిపల్లి గ్రామ కరెంటు సమస్యను వెంటనే తీర్చాలని లేనిచో ఏఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మహిళలు చిన్నారులు రక్షణకు భరోసా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**




**నిర్మల్ జూన్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
మహిళలు చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు, అత్యాచారాలు, పోక్సో కేసుల బాధితులకు సమగ్ర సహాయం అందించేందుకు భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. బాధితులకు వైద్య న్యాయ మానసిక పునరావాస ఆర్థిక సహాయాన్ని ఒకే వేదికపై అందించే విధంగా భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని వారు పేర్కొన్నారు.భరోసా కేంద్రం ద్వారా బాధితులకు మెడికో లీగల్ పరీక్షలు కౌన్సిలింగ్ న్యాయ సహాయం తాత్కాలిక ఆశ్రయం పునరావాస సేవలు అందించబడతాయని తెలిపారు. అలాగే పోక్సో మరియు అత్యాచార కేసుల బాధితులకు ప్రభుత్వం కల్పించే పరిహారం అందించేందుకు జిల్లా సంక్షేమ శాఖ జిల్లా న్యాయ సేవా సంస్థ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో చర్యలు చేపడతారని అన్నారు.కేసుల దర్యాప్తులో దర్యాప్తు అధికారులు బాధితుల హక్కులను పరిరక్షిస్తూ చట్ట ప్రకారం నిర్దేశించిన గడువుల్లో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. బాధితులకు పరిహారం న్యాయ సహాయం పునరావాసం వంటి సేవలు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని ఆదేశించారు.జిల్లా విద్యాశాఖ మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు మున్సిపల్ పరిధిలోని మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ బాలల సంక్షేమ కమిటీ జువెనైల్ జస్టిస్ బోర్డు సఖీ కేంద్రం తదితర సంస్థలు మహిళలు చిన్నారుల రక్షణ మరియు పునరావాస కార్యక్రమాల్లో భాగస్వాములవు తున్నాయని తెలిపారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాల విషయంలో బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులు భయపడకుండా పోలీసులను, భరోసా కేంద్రాలను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఐఆర్బీ ఎస్ఐ సంజీవ్ ,డీసీఐఆర్బీ సీఐ కిరణ్ గారు, డీఎస్పీ మురళి, సీడబ్ల్యూసీ సభ్యులు శ్రీలత, అనిల్ కుమార్, సైమన్, చైల్డ్‌లైన్ విభాగం కౌన్సిలర్ కోఆర్డినేటర్, ఎన్జీఓ ప్రతినిధులు, భరోసా కేంద్ర ఇన్‌చార్జ్ ఎస్ఐ నరసయ్య, భరోసా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఐదవ కార్పొరేటర్ లలిత భానుచందర్.**



**మహబూబ్‌నగర్. జూన్19(మీడియా టుడే):–** మహబూబ్‌నగర్ జిల్లా ఎదిరే పరిధిలో నిర్వహిస్తున్న మహత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ కార్పొరేటర్ లలిత భానుచందర్ మాట్లాడుతూ. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలలో ఉచిత విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో విద్యను బలోపేతం చేయడం కోసం పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్, బెల్ట్, టైయ్, షూ పంపిణీ చేశారు.ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను విద్యార్థులు చక్కగా వినియోగించుకొని సమాజంలో విద్యకు మించిన ఆయుధం మరొకటి లేదని రేపటి సమాజమును జ్ఞానవంతులుగా తయారు చేసే విద్యా మందిరం పాఠశాల లేనని వారు కొనియాడారు. రేపటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని క్రమశిక్షణతో, పట్టుదలతో ఇష్టమైన రంగంలో ఎంచుకొని ఆ రంగంలో ముందుండే విధంగా ప్రణాళికను రూపొందించుకుని ఉన్నతంగా చదువుకొని సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని వారు విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎదిరే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమచందర్, శ్రీనివాస్, నాయకులు స్థానిక పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగుల వారి నూతన పట్టు వస్త్రాలంకరణలో బిఆర్ఎస్ నాయకులు

## మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 19:**



గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గంగుల జానకి రాముల కుమారులు ఆయన గంగుల బాల సైదులు వారి కుమారుల నూతన పట్టువస్త్రాలు అలంకరణలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్ మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ వీరశీ రెడ్డి శంబిరెడ్డి తో కలిసి చిన్నారులను ఆశీర్వదించారు అదేవిధంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులతో విందుభోజనం చేసి ఆనందింప చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అడ్వకేట్ జక్కుల నాగేశ్వరరావు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ముంగి అచ్చయ్య గ్రామ బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఐ యంత్రం ప్రారంభానికి సిద్ధం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 19:**



జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న ఎం.ఆర్.ఐ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. యంత్రం ఏర్పాటు పనులు తుదిదశకు చేరుకున్నాయని, ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎం.ఆర్.ఐ యంత్రం అందుబాటులోకి రావడం వల్ల జిల్లాలోనే అధునాతన వైద్య సేవలు ప్రజలకు లభిస్తాయని తెలిపారు. ఎం ఆర్ ఐ చేసిన వ్యక్తుల పేర్లు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎం ఆర్ ఐ వైద్య సేవలకు ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని,ఇకపై సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఆసుపత్రిలో రోగులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది,సాంకేతికసదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రాజేంద్రప్రసాద్,వైద్యులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి టీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

## నారాయణఖేడ్ నియోజకవర్గంలో 20 కుటుంబాలు పార్టీలో చేరిక

**నారాయణఖేడ్, జూన్ 19:**



తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కవిత ప్రకటించిన ఉచిత విద్య, వైద్యం, రైతే రాజు, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు.నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాపు మల్ శెట్టి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పార్టీ కండువా కప్పుకొని టీఆర్ఎస్‌లో చేరగా, బాపు మల్ శెట్టి వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకత్వం కొరవడిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.పార్టీలో చేరిన వారిలో జగన్నాథ్‌పూర్‌కు చెందిన శరణప్ప, ఎనక్‌పల్లికి చెందిన నాగిరెడ్డి, నాగపూర్‌కు చెందిన కిషన్ నాయక్, బోరంచకు చెందిన సంగమేశ్, బాణాపూర్‌కు చెందిన సురేష్ పాటిల్, బెల్లాపూర్‌కు చెందిన మోహన్ చారి, హంగిర్గాకు చెందిన రేఖ నాయక్, గార్లకు చెందిన బుల్లి భాయ్, బాబు నాయక్ తదితరులతో పాటు సుమారు 20 కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు భీమయ్య ముదిరాజ్ (ఆర్టీడీ ఎస్ఐ), విట్టల్ చారి, మాణిక్యం ముదిరాజ్, మోహన్ నాయక్, ధీరజ్ ఆశీర్వాదం, ప్రశాంత్, నాగయ్య స్వామి, పండరి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**



మెదక్ జిల్లా న్యాయస్థానంలో పరిధిలో ఈనెల 20 తేదీన ఉదయం 10 గంటలకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయశాఖ చైర్పర్సన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తెలిపారు .శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజీపడదగిన కేసులన్నీ రాజకుదురుకొని సంతోషంగా ఉండాలన్నారు. ప్రతి మనిషిలో క్షేమ గుణం కలిగి ఉండాలన్నారు. రాజకుదురుచుకుంటే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. క్షణికావేశంలో పెట్టుకున్న కేసులన్నీ రాజకుదురుచుకుంటే ఇది వర్గాలు సంతోషంగా స్నేహపూర్వకంగా ఉండొచ్చు అన్నారు భార్యాభర్తలు తగాదాలను పడితే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి రాజకీయం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు .మెదక్ జిల్లాలో నేటి వరకు సుమారు 3వేల కేసులు రాజీ కుదిర్చినట్లు తెలిపారు.రేపు మెగా జాతీయ లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఫస్ట్ ఎడిషనల్ కోర్టు జడ్జ్ శ్రీమతి సుబవల్లి జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్లు 17,18,31 నిబంధనల ప్రకారం అమలు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**



ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్లు 17, 18 మరియు 31 ప్రకారం క్రింది నిబంధనలు అమలులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలియజేశారు.సెక్షన్ - 17 ఏ వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలలో ఓటరు జాబితాలలో నమోదు కావడానికి అర్హుడు కాదు. సెక్షన్ 18: ఏ వ్యక్తి ఒకే నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఒకటి కంటే ఎక్కువ సార్లు నమోదు కావడానికి అర్హుడు కాదు. సెక్షన్ - 31: ఏవ్యక్తి, ఓటరు జాబితా తయారీ, సవరణ లేదా దిద్దుబాటుకు సంబంధించి, లేదా ఓటరు జాబితాలో ఏదైనా పేరును చేర్చడం లేదా తొలగించడం సంబంధించి, తాను ఇచ్చిన సమాచారం అసత్యమని తెలిసినా, లేదా అసత్యమని నమ్మినా, లేదా నిజమని నమ్మని ఏదైనా తప్పుడు ప్రకటన లేదా లిఖితపూర్వక ధృవీకరణ సమర్పించినట్లయితే, అతనికి ఒక సంవత్సరం వరకు కారాగార శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడవచ్చునని తెలియజేయడం జరిగింది. జిల్లా లోని ఓటర్లు జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్.(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో పాల్గొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకునేందుకు బూత్ లెవల్ అధికారులు ఇచ్చే ఫారంను పూరించి ఇవ్వాల్సిందిగా కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని సెక్షన్ 17, 18 మరియు 31 అమలులో ఉన్నందున ఓటర్లు తప్పులు చేయకుండా జాగ్రత్తగా వివరాలు ఇవ్వాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - -వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి.
- -నూతన ఆసుపత్రి అందుబాటుతో గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి.
- -తిరుమలాయపాలెం 100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.
- -తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లక్ష్యమే విజయానికి మార్గం

## ఎస్పీ పరితోష్ పంకజ్ - స్పార్క్ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి ప్రేరణ

### పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి కీలక సూచనలు

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, జూన్ 19.**



పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, నిరంతర సాధన తప్పనిసరి అని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పార్క్ (స్పార్క్ – సపోర్టింగ్ పోటీంటిల్ అండ్ అకాడమిక్ రైస్ ఫర్ ఖాకి పర్సనల్ ఞ కిడ్స్ ) కార్యక్రమంలో భాగంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పోలీసు సిబ్బందికి ఆయన ప్రేరణాత్మక సందేశం అందించారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్‌తో కలిసి పాల్గొన్న ఎస్పీ, యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమైన సమయంలో తాము చేసిన కృషి, ఎదుర్కొన్న సవాళ్లు, సాధనకు సంబంధించిన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదివితే ఏ పరీక్షలోనైనా విజయం సాధించవచ్చని సూచించారు.ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే చదువుకు సమయం కేటాయించి లక్ష్య సాధనకు కృషి చేయాలని ప్రోత్సహించారు. తాము కూడా విధులు నిర్వహిస్తూ కష్టపడి చదివి సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించామని తెలిపారు. దృఢ సంకల్పానికి నిరంతర కృషి తోడైతే విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు.ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని, సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ సామర్థ్యాలపై నమ్మకం ఉంచుకుని కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లకు నూతన పరికరాలను అందజేసిన జిల్లా ఎస్పీ



**నిర్మల్ జూన్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

జిల్లా పోలీసు శాఖను మరింత సాంకేతికంగా బలోపేతం చేయడం ప్రజలకు వేగవంతమైన సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో శుక్రవారం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు నూతన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్న పోలీస్ స్టేషన్లకు బార్‌కోడ్ స్కానర్లు, లేబుల్ ప్రింటర్లు, సింగిల్ డిజిట్ స్కానర్లు, ఫింగర్ ప్రింట్ బ్యూరో సిస్టమ్స్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు, ప్రింటర్లను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో కేసుల సంఖ్య పెరగడం వల్ల కంప్యూటర్లు ట్యాబ్‌ల సాంకేతిక సమస్యల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ పరికరాలు ఉపయోగపడనున్నాతాయి అని అన్నారు.మరి ముఖ్యంగా కోర్టు కేసుల వివరాలను వేగవంతంగా నమోదు చేయడం దానితో పాటు కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు సమన్వయ అధికారులు ప్రాసిక్యూషన్ అధికారులకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా న్యాయ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటి సహకారం అందనుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి,సమ్మయ్య, ఆర్.ఐ (అడ్మిన్) రామ్ నిరంజన్ రావ్ ,ఎస్సైలు జీ.లింబాద్రి , శ్రీకాంత్, రవీందర్ , గణేష్ , గోపి, శ్రావణి, హన్మండ్లు , డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ లో ఘనంగా అక్షర అభ్యాస కార్యక్రమం

## అంగన్వాడీ స్కూల్ లో పిల్లలను చేర్పించడం వల్ల పిల్లల మేథో శక్తి అభివృద్ధి చెందుతుంది.

### పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్

**మీడియా టుడే గరిడేపల్లి జూన్ 19:**



చిన్నపిల్లలను పాఠశాలలో చేర్పించటం కంటే ముందు అంగన్వాడి పాఠశాలలకు పంపడం వల్ల వారికి మేదోశక్తి పెరుగుతుందని అలాగే క్రియేటివ్ నాలెడ్జ్ ఉత్పన్నం అవుతుందని, కావున తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల కంటే ముందు అంగన్వాడి లకు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ పిల్లల తల్లి తండ్రులను కోరారు. ఈ రోజు గరిడేపల్లి మండలం లోని గానుగబండ అంగన్వాడి 1వ సెంటర్ లో అక్షరభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఈరోజే అంగన్వాడీలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు తమ పిల్లలను పంపే కంటే ముందు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించడం ద్వారా వారి తెలివితేటలు పెరిగే అవకాశం ఉండడంతో పాటు, పిల్లలలో చురుకుదనం మరింత పెరుగుతుందని,తద్వారా విద్యలో ఉన్నతంగా రాణించడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. రాబోయే కాలంలో మరింత మంది విద్యార్థులను అంగన్వాడీ లలో చేరే విధంగా తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తాళ్ల అనిత, అమరారపు సత్యవతి,గోధుముల లిఖిత, ఈశ్వరాచారీ, హిమాంబి, అక్కమ్మ, రేణుక, తిరపమ్మ, అనూష, గోవిందమ్మ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూన్ 19 :**



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, దేశ ప్రజల సమస్యలను పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ ధైర్యంగా ప్రస్తావిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం, రైతులు, యువత, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ విజయానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరినాట్లు మొదలు కావొస్తున్న ఇంకా కొనుగోలు కాని ధాన్యం రైతన్నల ఆందోళన

**-ఉడుత శ్రీశైలం యాదవ్ చౌటుప్పల్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూన్19:** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పలు ప్రాంతాల్లో వరి నాట్లు ప్రారంభమైనప్పటికీ, గత సీజన్‌కు చెందిన ధాన్యం ఇంకా పూర్తిస్థాయిలో కొనుగోలు కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం జరగడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే కొత్త సీజన్‌లో వరి నాట్లు ప్రారంభమైన నేపథ్యంలో, పాత ధాన్యం కొనుగోలు పూర్తికాకపోవడం రైతులకు ఆర్థిక భారం అవుతోందని పేర్కొన్నారు.అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఉడుత శ్రీశైలం యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ గాంధీ జయంతి సందర్భంగా పండ్లు పంచిన కాంగ్రెస్

**మెదక్ జిల్లా నర్సాపూర్ మీడియా టుడే జూన్ 19**



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ పట్టణంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు, అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం కోసం మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు.అనంతరం నర్సాపూర్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి నర్సాపూర్ మండలంలోని గొల్లపల్లి, మూసాపేట్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ హర్దీప్ కర్కాను శుభాకాంక్షలు తెలిపిన లయన్ నివేదన్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 19 :**



ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చార్టర్ అధ్యక్షుడు లయన్ నివేదన్ పంజాబ్ రాష్ట్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ అమృత్సర్ గవర్నర్ లయన్ హర్దీప్ కర్కాను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ లయన్ నివేదన్ గుజరాతీ ఎం జె ఎఫ్ కి స్వాగతం పలికి వారి జిల్లాకు సంబంధించిన లయన్ పిన్ తో గౌరవించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని నివేదన్ తెలిపారు. అనంతరం వారు అమృత్ సర్ లో చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి గవర్నర్ వివరించడం జరిగిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు విస్తరించబడినయని వారు కొనియాడారు అందులో భాగంగా శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ప్రతినిధులు కలవడం ఆనందదాయకమనీ నివేదన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంతానీ విజయ్, నర్సా గౌడ్, అల్జాపూర్ అనిల్, ఒమాన్ శ్రీధర్, డా. రజినీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల శ్రీనివాస్ గౌడ్, బొచ్కర్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జూదంపై పోలీసుల దాడి

**ఎనిమిది మంది అరెస్టు**

**రూ.10,587 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19**

తూప్రాన్‌లోని గీతా స్కూల్ వెంచర్ సమీపంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10,587 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిలో మల్లబోయిన గణేష్, ఇటుక్యాల రేవంత్ రెడ్డి, మస్కూరి రాజు, కుమ్మరి మొగిలి, చిరుమాని పరమేశ్, పైనం సాయి కుమార్, మంతూరి రాజశేఖర్, వెంచర్ల రాజు ఉన్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జూదం వ్యక్తులు, కుటుంబాలతో పాటు సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఎస్పీ పేర్కొన్నారు. తమ పరిసరాల్లో జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా, గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో జిల్లాలో నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అనిల్ కుమార్ యాదవ్

**శేరిలింగం పల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 19:**



అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, భారత్ జోడో ప్రథమ యాత్రికుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా విద్యార్థి, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు కొండాపూర్ లోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో నిర్వహించిన వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. యువజన విభాగం మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్, ఎన్ఎస్‌యు ఐ చందానగర్ డివిజన్ అధ్యక్షులు మౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, సీనియర్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, యువజన విద్యార్థి,మహిళ మరియు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాలా కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి- ఆకృతి కన్స్ట్రక్షన్ పై ఎమ్మార్వో కు పిర్యాదు**



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 19:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నెం. 21లో గల ప్రభుత్వ భూమిలో ఆకృతి కన్స్ట్రక్షన్ అనే నిర్మాణ సంస్థ నాలాను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న విషయమై కఠిన చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం ఒకవైపు ప్రభుత్వ భూములను, చెరువులను, నాలాలను పరిరక్షిస్తామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ ఆక్రమణలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా, గ్రామ ప్రజలకు ఎంతో ముఖ్యమైన శ్మశానవాటిక ప్రాంతాన్ని మరియు చెరువు నీటి ప్రవాహానికి ఉపయోగపడే సహజ నాలాను కూడా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.నాలా ఆక్రమణల కారణంగా భవిష్యత్తులో భారీ వర్షాల సమయంలో వరద ముప్పు ఏర్పడి పరిసర కాలనీలు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. చెరువులకు నీటి ప్రవాహ మార్గాలు మూసివేయబడటం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి, ప్రభుత్వ భూమి, నాలా మరియు శ్మశానవాటికపై జరిగిన ఆక్రమణలను తొలగించి అసలు స్థితిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో గ్రామస్తులు మరియు స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని గంగాధర్ రెడ్డి హెచ్చరించారు.

# వాతావరణ అనుకూలతను బట్టి రైతులు పంటల సాగు చేపట్టాలి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 19:**

వాతావరణ అనుకూలతను బట్టి రైతులు పంటల సాగు చేపట్టాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్స్ లో వ్యవసాయ శాఖ ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కిసాన్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల ఆర్థికాభివృద్ధికి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు స్పష్టం చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో సమృద్ధిగా అందిస్తున్నామని తెలిపారు. రైతులు పంట మార్పిడి ద్వారా అధిక ఆదాయం పొందే విధంగా పంటల సాగు చేపట్టాలని సూచించారు. మక్కలు, అపరాలు, వాణిజ్య పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. ఇట్టి పంటలకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ రైతుల యొక్క సంక్షేమానికి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు ఆరుకాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంటలు సాగుపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సన్న బియ్యానికి 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 1.19 లక్షల మెట్రిక్ టన్నులు మక్కలు దిగుమతి వచ్చినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసామన్నారు. రైతులను మభ్య పెట్టే మిల్లర్లు, వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని అవసరమైతే మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ, ట్రక్ షీట్ సకాలంలో జారీ చేయకపోవడం వల్ల రైతులకు కొంత ఇబ్బంది కలిగిందని భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని తెలిపారు.ఎల్ నినో వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కిసాన్ మేళాలో పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిం చేందుకు రైతులకు అవగాహన కల్పిస్తు న్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేత పరిజ్ఞానం అందుబాటులో ఉన్నదని వాటన్నిటిని విని యోగించుకోవాలని సూచించారు .భూసారన్ని బట్టి పంటలు సాగు చేయాలని తెలిపారు.



ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ శాఖ సూచన ప్రకారం తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నయ పంటలు సాగకు రైతుల మొగ్గు చూపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ ద్వారా ప్రణాళిక తయారు చేశారని ఆ ప్రణాళిక ప్రకారం రైతులు పంటలు సాగు చేపట్టాలని తెలిపారు. పంటల వైవిధ్యం వల్ల భూసారం పెరుగుతుందని వ్యవసాయ సాంకేతిక శాస్త్రవేత్తలు యొక్క సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. యూరియా రైతువేదికలలో విక్రయిస్తు న్నామని పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. యూరియా కొరకు రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లు రైతులు పరిశీలించి యంత్రాలు, ఆధునిక పద్ధతులు విత్తనాలు తదితర వ్యవసాయ అంశాలపై రైతులు సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు,సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక అధికారి డా కుమార స్వామి, ఉద్యాన అధికారి తిరుపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, సింగిల్ విండో చైర్మన్లు తిరుపతి రెడ్డి, కుమార్ యాదవ్, సంపత్, నర్సింగ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టన్న, పంతగాని తిరుమల, గుమ్మడి శ్రీదేవి వ్యవసాయ అధికారులు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రతి దశను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి -సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.**



**ములుగు కలెక్టరేట్ జూన్19(మీడియా టుడే)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, వాటి తిరిగి స్వీకరణ, ఓటరు వివరాల ధృవీకరణ తదితర ప్రక్రియలను ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు.బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. జిల్లాల వారీగా ఎస్ఐఆర్ అమలుకు చేపట్టిన చర్యలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహిస్తామని, ప్రతి దశను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని వివరించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎన్నికల తహసీల్దార్ సలీం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మహమ్మారిపై సమాజం సమష్టిగా పోరాడాలి

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ - నషా ముక్త్ భారత్ అభియాన్" పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ:**

**యువత శక్తి దేశ భవిష్యత్తు మాదకద్రవ్యాలకు 'నో' చెప్పండి - యువత భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 19**

"మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టే సామాజిక శాపం. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి యువతను సరైన మార్గంలో నడిపించాలి. ప్రజల సహకారంతో వనపర్తి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పి సునిత రెడ్డి, ఐపీఎస్,. అన్నారు తెలంగాణ ప్రభుత్వం, దివ్యాంగులు, వృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ డైరెక్టర్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జూన్ 17 నుండి 26 వరకు నషా ముక్త్ సప్తః వారోత్సవాల సందర్భంగా వారం రోజులు అవగాహన కార్యక్రమాలలో భాగంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ "నషా ముక్త్ భారత్ అభియాన్" పోస్టర్ ను జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఐపీఎస్ ఆవిష్కరించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలను మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు."నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, యువతను సరైన మార్గంలో నడిపించడం మరియు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావడం అత్యంత అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియో గానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ,బాలాజీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. సుధారాణి గారు,జిల్లా బాలల పరిరక్షణ అదికాకరి, రాంబాబు, జిల్లా సంక్షేమ సూపరిండెంట్ అరుంధతి, చైల్డ్ ప్రొటెక్షన్ డీసీపీయూ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# భూములు కోల్పోయే రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం అందించి న్యాయం చేసేందుకు చర్యలు

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ 19**




జిల్లాలోని. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయే రైతులకు ఆమోదయోగ్యమైన పరిహారం అందించి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ నిర్మాణంలో భాగంగా తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో భూసేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి లింకు కెనాల్ పరిధిలోని 90 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారుఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. లింక్ కెనాల్ నిర్మాణం కోసం వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట, సంగినేనిపల్లి గ్రామాల పరిధిలో సేకరించనున్న 90 ఎకరాలకు సంబంధించి తమ గ్రామాలకి చెందిన చిన్న, సన్నకారు రైతులే ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.11.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం న్యాయపరమైన పరిహారం అందించి తమను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ముందు సింగోటం వైపు నుండి భూసేకరణ ప్రారంభించి తమ వద్ద చేయాలని రైతులు అధికారులను కోరారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింక్ కెనాల్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని చెప్పారు. గతంలో వల్లభాపూర్, బొల్లారం గ్రామాల్లో చేసిన భూసేకరణ మాదిరిగానే ఇక్కడ కూడా చేస్తామని తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరపున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. కాబట్టి రైతులు వాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకుని తమ విన్నపాన్ని తెలియజేయాలని సూచించారు. తాము రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఎంత ఇవ్వవచ్చు అనేది త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామానికి అధికారులు వచ్చి పరిహారం గురించి చెప్పడం జరుగుతుందని తెలియజేశారు సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బామ్మి గ్రామానికి సందర్శించిన విఠల్ రెడ్డి

**తానూర్ జూన్ 19 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



బామ్మి గ్రామంలో నీరు పేదాలు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం విఠల్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి సందర్శించి.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీరు పేద ప్రజల యొక్క సొంతింటి కల సాకారం చేస్తున్నారు అని అన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను అప్పగించిన సీఐ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 19 :**



ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి సెల్ ఫోన్ లను సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితులకు 10 సెల్ ఫోన్ లను అప్పగించడం జరిగిందని, ఇందులో భాగంగా 3 రెండు సంవత్సరాల క్రితం ,రెండు సెల్ ఫోన్ లు మరియు సంవత్సరం క్రితం, 5 సెల్ ఫోన్ లు ఐదు నెలల్లోపు సెల్ ఫోన్ లను ఇవ్వడం జరిగింది. పోగొట్టుకున్న బాధితులు తోట రాజమణి, భాగ్యలక్ష్మి, గట్ట సత్యనారాయణ, మొగులయ్య, రాజేందర్, వినీష్ చౌహన్, ఉమాదేవి, నిషిత్ పర్వీన, గడ్డం కరుణాకర్, చిల్ల శ్రీనివాస్ లను సెల్ ఫోన్ లను అప్పగించడం జరిగిందని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ఆలయ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మెదక్ అయ్యప్పదేవాలయంలో స్వామి మూలవిరాట్ మూర్తికి ఫలపంచామృత మహాభిషేకాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 19.



రంగంపేట మదనానంద పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీ స్వామి కరకముల చేత ఈక్రతువు కొనసాగగా, ఆలయ గోపుర శిఖరానికి భక్తులు అభిషేకం నిర్వహించారు అంతకుముందు ఆలయంలో అష్టోత్తర శతకలశ స్థాపన పూజ నిర్వహించారు. అనంతరం మాధవానంద సరస్వతీ స్వామి... నవగ్రహాలు, ఆంజనేయస్వామి, శివలింగానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వామి గర్భగుడిలోని అయ్యప్పస్వామి మూలవిరాటు ఫలపంచామృత మహాభిషేకం నిర్వహించగా, అదే సమయంలో ఆలయశిఖరానికి అనంతసాగర్ సరస్వతీ క్షేత్ర ధర్మాధికారి అష్టకాల విద్యామనోహరశర్మ, గురుస్వామి హరిదాస్, ఆలయ సేవకులు వైద్యరాజు, వేదపండితులు, భక్తులు అభిషేకం చేశారు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అయ్యప్పస్. అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ హరిశ్చంద్రారెడ్డి ఆలయ శిఖరానికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రథయాత్రవేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రథయాత్రను నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవవిగ్రహాన్ని రథంపై అలంకరించి.. పట్టణ పురవీధులగుండా ఊరేగించారు. కేరళ వాయిద్యం, మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి స్థానిక ఆలయం వద్ద ప్రారంభమైన రథయాత్ర మార్కెట్, జేఎన్రోడ్డు, రాందాస్ చౌరస్తా, ఎంజే రోడ్డు, పాతబస్టాండ్ మీదుగా కొనసాగింది. సాయంత్రం ఆలయంలో లలిత, విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు వైద్యశ్రీనివాస్, వైద్యమణికంఠ, అశోక్, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక, మాజీ చైర్మెన్లు భట్టిజగపతి, మల్లికార్జున్ గౌడ్, చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఆలయ బాధ్యులు వీర్ కుమార్ , రామాంజనేయులు, చక్రపాణి, కొండ శ్రీనివాస్, వెంకట్ నారాయణ, ఉప్పల శ్రీనివాస్, పార్థివనాథ్ రాజు, రమేశ్ ,రాజన్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీ.

**గజ్వేల్ జూన్ 19(మీడియా టు డే )**



సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని వేలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్ తప్పెట్ల ఎల్లమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యను జీవితంలో అత్యంత ముఖ్యమైన సాధనంగా భావించి కష్టపడి చదవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులను అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయనీయులు



చిలుకూరు :-జూన్ 19(మీడియా టుడే )

చిలుకూరు మండలంలోని రామపురం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్లు ఎక్కువగా అవ్వాలని డోర్ టు డోర్ ప్రచారం పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలని పిల్లలకు మరియు తల్లిదండ్రులకు తెలియజేసి పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి పాఠ్యపుస్తకాలను మరియు సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తూ పిల్లల్ని తల్లిదండ్రుల వలె భద్రంగా చూసుకుంటూ సమాజ జ్ఞానము మరియు సమాజంలో జరుగుతున్నటువంటి పరిస్థితుల గురించి తెలియజేస్తూ ప్రకృతి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియపరుస్తూ చెట్లు మరియు మొక్కల వలన ఆక్సిజన్ ఏ విధంగా అందుతుంది మొక్కలు నాటడం వలన ఉపయోగాలు ఏంటి అని వివరిస్తూ తమ పాఠశాలలో పిల్లలకు తెలియపరిచే విధంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు పిల్లలకు మంచి ఆహ్లాదకరంగా అనిపించుట కొరకు స్కూలు ఆవరణంలో కొన్ని మొక్కలు పిల్లలతో నాటిస్తూ పిల్లలకి మొక్కలను పెంచే విధానాన్ని తెలియపరుస్తూ ప్రతి ఐదు మందికి ఒక మొక్కని బాధ్యతగా ఇచ్చి చెట్లను నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వసంత, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కమల ప్రియా, ఐ ఆర్ ఈ పి పద్మ, స్కావెంజర్, అంగన్వాడి ఆయాలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: మేకల ఆంజనేయులు

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి జూన్ 19**



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 20, 21, 22 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ, జూన్ 20వ తేదీన జరిగే బహిరంగ సభకు మండలంలోని వ్యవసాయ కూలీలు, రైతులు, గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ రంగాలకు చెందిన శ్రామికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల కారణంగా రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఉపాధి అవకాశాల కొరత, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వల్ల శ్రామిక వర్గాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల అమలు, ఉపాధి హామీ పథకంలో పనిదినాల పెంపు, సామాజిక భద్రత కల్పించడం, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడం రాష్ట్ర మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు.అందువల్ల మండలంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మేకల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలి

**ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి - ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం, చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ (ూ×ూఖీ )ఆధ్వర్యంలో పాఠశాలల జిల్లా విద్యా అధికారికి వినతి పత్రం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 19**

శుక్రవారం రోజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లాలో పాఠశాల విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని పాఠశాల జిల్లా విద్యా అధికారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందిని ఏఐఎస్ఎఫ్(ూ×ూఖీ ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ అన్నారు అనంతరం మాట్లాడుతూరాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యా వ్యవస్థలో కార్పొరేట్, ప్రవేట్ సంస్థలు అక్షరాలతో విద్య వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్యా హక్కు చట్టం - 2009 ప్రకారం ప్రతి ప్రవేట్, కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలల్లో 25% ఉచిత విద్యా బడుగు బలహీనతల వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాలని విద్యా హక్కు చట్టంలో పొందుపరిచిన పట్టించుకోకుండా వ్యవహరించటం సరికాదు అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు బలవంతపు విక్రయాలను నిషేధించాలన్నారు. మరో పక్కన విద్యా రంగంలో సమస్యలు రాకుండా విద్యార్థులకు న్యాయం చేస్తాం అని విద్యార్థుల బలిదానలతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవమానించేలా వ్యవహరిస్తూ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేలకు తగ్గిస్తా అన్న మాటను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మరియు విద్యా శాఖకు మంత్రికు నియమించకపోవటం విద్యను బ్రస్టు పట్టించడం విద్యార్థి అమరవీరులను అవమానించటమే అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చెయ్యాలి. విద్యా వ్యవస్థను కాపాడాలని లేని యడల విద్యార్థుల ఉద్యమాలకు నందిపలకరం తప్పదని హెచ్చరించారు. విద్యారంగ సమస్యలపై డీఈఓకు వినతి పత్రం ఇచ్చి పై అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరటం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహారిక ,ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య, సంకే వంశీ మరియు బోధసు ప్రవలిక, మామిండ్ల అనిల్, బండారి చందు, రామ్ చరణ్ పాల్గొన్నారు



# బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్ తెలంగాణ

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 19(మీడియా టుడే)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ.87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (జ=ఖీ) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొంగర, రావిరాల, శ్రీశైలం రోడ్డు, లాచునూరు, అవరమియగూడెం, జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ద తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పట్టణీకరణ దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

**తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు**

దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించబడినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. హైదరాబాద్--పూణే, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా, భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే మరియు డీపీఆర్ (ఖూ=) పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని, ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డి జిల్లా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి రహదారి అనుసంధానం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరైనట్లు తెలిపారు.గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంగర, రావిరాల, తిమ్మాపూర్, లాచునూరు, అవరమియగూడెం తదితర ప్రాంతాలకు సంబంధించిన అన్ని రహదారి నిర్మాణ పనులను తక్షణమే సమీక్షించి, రాబోయే కొద్ది నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా కందుకూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ఇంటింటి సమగ్ర సర్వే విజయవంతానికి అందరి సహకారం అవసరం

**బీఎల్ఓలు, బీఎల్ఏలకు అవగాహన సదస్సు నిర్వహించిన తహాశీల్దార్ రమేష్**

**వరంగల్ జిల్లా బ్యూరో జూన్ 19, మీడియా టుడే.**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సూచనలతో 2026 జూన్ 25 నుండి జూలై 24 వరకు నిర్వహించనున్న ఓటర్ల ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమం విజయవంతానికి సంబంధించి ఖానాపూర్ మండలం రైతు వేదికలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక తహాశీల్దార్ నంగునూరి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ స్థాయి శిక్షణాధికారులు లక్కరాజు సుధాకర్ రావు మరియు సతీష్ కుమార్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, నమోదు ఫారాలను అందజేసి, పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. ఓటర్ల నుంచి ధృవీకరణ సంతకాలు తీసుకుని, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా ఎలాంటి పొరపాట్లు లేని పారదర్శక, స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.అలాగే వివిధ రాజకీయ పార్టీల తరపున నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్ఓలకు పూర్తిస్థాయి సహకారం అందించి సర్వేను విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ప్రజలు కూడా తమ వివరాలను సక్రమంగా అందించి ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ప్రతినిధులు, మండల పరిధిలోని బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి.రమేష్ రెడ్డి జూన్ 19**

ఈ రోజు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకువనపర్తి జిల్లా క్యాంప్ ఆఫీస్ లో బావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ప్రోగ్రాం పెద్ద ఎత్తున జరిగింది ఇట్టి ప్రోగ్రాం కి మున్సిపల్ చైర్పర్సన్ మాధవి రమేష్ వైస్ చైర్ పర్సన్ మధు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి కౌన్సిలర్ వెంకటేష్ ఆర్టీవో మేంబర్ జాంగిర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్ ఒ సురేష్, రఘుపతిరావు, మాజీ కౌన్సిలర్ బి కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ కదిరి రాములు, కౌన్సిలర్ రాధాకృష్ణవిజయలక్ష్మి, స్పోక్ పర్సన్ కోళ్లవెంకటేష్ , జనరల్ సెక్రెటరీ చిర్ల జనార్ధన్, రఘు యాదవ్, వెంకటేష్, తిరుపతయ్య,ఏదుల మండల ప్రెసిడెంట్ సుఖేందర్ రెడ్డి, లక్ష్మణ్,పెద్దమందడి మండల ప్రెసిడెంట్ వెంకటస్వామి, మండ్ల దేవన్న నాయుడు,శేఖర్ రెడ్డి, హర్ష రాజ్,అక్షయ్, ఈశ్వర్, కార్తీక్, విక్కీ, బన్నీ, కిరణ్, మాజీ కౌన్సిలర్ యాదన్న, ఎల్ఐసి కృష్ణ, రవి యాదవ్, మురళి,మైనార్టీ నాయకులు ఆయుబు ఖాన్, వసీం, ఇర్ఫాన్, అస్లాం, కౌసర్,సుమేర్, ఉమర్, జయానంద్, అనిల్, శివ, అబ్రార్, కాంగ్రెస్ కార్యకర్తలు కౌన్సిలర్సు మిగతా వివిధ హోదాల్లో ఉన్న అందరూ పెద్ద ఎత్తున వచ్చి ప్రోగ్రాం ని పెద్ద ఎత్తున సక్సెస్ చేసినందుకు అందరికీ ధన్యవాదాలు

## చిన్నారుల మధ్య రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఇర్షాద్ ఖాన్

**- ఆశా కుటీర్ ఫౌండేషన్‌లో అనాథ, దృష్టి లోపం ఉన్న చిన్నారులతో కేక్ కట్ చేసి భోజన విందు**



**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్‌లోని ఆశా కుటీర్ ఫౌండేషన్‌లో బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దృష్టి లోపం ఉన్న చిన్నారులు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి ప్రత్యేక భోజన విందును ఏర్పాటు చేశారు. చిన్నారులతో ఆప్యాయంగా గడిపి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, అనాథలు, ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజాసేవే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎం. పరమేశ్వర్ రెడ్డి ప్రజాసేవకు, సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ శ్రేణులను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వారి స్ఫూర్తితోనే ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షాహిద్, పవన్, రాజశేఖర్, కిట్టు, మొహ్సిన్, ఫాసీ, రామ్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులతో ఆప్యాయంగా గడిపి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సేవాభావాన్ని చాటిచెప్పిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## అనుమతులు లేకుండా నారాయణ పాఠశాల నిర్వహణపై ఆందోళన

**- పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

**-అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని ధర్నా నిర్వహించిన నాయకులు**

**-అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించిన బోడుప్పల్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు రమోల శ్రావణ్ కుమార్**





**ఉప్పల్, జూన్ 19 (మీడియా టుడే ప్రతినిధి):** బోడుప్పల్‌లో అనుమతులు లేకుండా నారాయణ పాఠశాల నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకుని మూసివేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు రమోల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యానికి అధికారులు సహకరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులపై అధిక ఫీజుల భారం మోపుతున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకుడు తెలంగాణ సంపత్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అభినయ్ గౌడ్, పాశం శివ, ఎస్ఎఫ్ఐ నాయకుడు కౌశిక్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు వినయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రెండేళ్లు పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ యువజన అవార్డు గ్రహీత వేణుగోపాల్

**భూపాల పల్లి మీడియా టుడే జూన్ 19:**



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెండేళ్లు విజయవంతమైన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కను అందజేసిన జాతీయ యువజన అవార్డు గ్రహీత గ్రహీత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత ఎస్. వేణుగోపాల్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంపటి భువన సుందర్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొని కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.

## పచ్చని పల్లెల్లో భూ దౌర్జన్యాలు

**జగదేవ్ పూర్ :జూన్ 19, (మీడియా టుడే)**



జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన మహిళ రైతు బోల్లు యాదవ్వ కు మునిగడప రెవెన్యూ శివారులో సర్వే నం.74 లో 2 ఎకరాల 30 గుంటల భూమిని 40 ఏళ్లుగా సాగు చేస్తున్నట్లు తెలిపారు. భూమి పక్కనే ఉన్న వట్టిపల్లి గ్రామనికి చెందిన వ్యక్తులు వృత్తిరీత్యా డీసీసీబి బ్యాంక్ మేనేజర్ కుడిక్యాల నాగభూషణం, ఆయన సోదరులు బీజేపీ జిల్లా నాయకుడు కుడిక్యాల రాములు,తమ్ముడు పాండు దౌర్జన్యంగా పక్క పొలం మహిళా రైతు భూమీలోకి అక్రమంగా చొరబడి మొదటి సారి విత్తనాలు కందులు,అనంతరం రెండవ సారి వేసిన పత్తి పంట విత్తనాలను ట్రాక్టర్‌తో పలుమార్లు దున్ని ధ్వంసం చేశారని మహిళా రైతు ఆరోపించారు. ఇదేం అని ప్రశ్నించిన మహిళా రైతు పై తన కుమారుడు సత్యనారాయణ జర్నలిస్ట్ పై దుర్భషాలాడుతూ దాడి చేసి గాయపరిచారు. వారితో వారి మనుషులతో ప్రాణ భయం ఉంది అని పిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేయగా జగదేవపూర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించి దౌర్జన్యం చేసిన వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో రౌడీ ఇజం దౌర్జన్యం చేస్తే ఊరుకోమని చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అవంచానియా సంఘటనలు జరిగిన డయల్ 100 కు ఫోన్ చేయాలి అని ఎవరు చట్టాన్ని చేతులకు తీసుకోకూడదాని సూచించారు. ఈ ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. డీసీసీ బ్యాంక్ మేనేజర్, బీజేపీ జిల్లా స్థాయి నాయకుడి పేర్లు భూవివాదంలో వినిపించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత ఉన్నవారే ఇలాంటి దౌర్జన్యం చేస్తుంటే సామాన్య రైతుల పరిస్థితి ఏమిటి?" అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. భాధిత మహిళా రైతు జగదేవపూర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం హామీలు కాగితాలకే పరిమితమా !

**-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ .**

**- కార్మికుల పైన అధికారుల వివక్ష తగదు.**



**మహబూబ్‌నగర్. జూన్19(మీడియా టుడే):–** కార్మికులకు జీతాల పెంపు,ఒకటో తారీకు నాడు వేతనాల చెల్లింపు హామీ అమలు కేవలం కాగితాలకే పరిమితమా అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వాపోయారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుతూ మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భోజన విరామ సమయంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ:– రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలో లక్ష 11 వేల మందికి పైగా కార్మికులకు జీతాలు పెంచుతున్నట్లు హామీ ఇచ్చి జీవో నెంబర్ 6 తెచ్చారని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ ఉద్యోగులకు సిబ్బందికి ఒకటో తారీకు నాడే వేతనాలు చెల్లించాలని ప్రత్యేక సర్క్యులర్ విడుదల చేసిన క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల నిర్వాహన చూస్తున్న సంబంధిత ఏజెన్సీల కాల పరిమితి ముగిసి దాదాపు ఏడాది గడిచిపోతున్న పట్టించుకోవడం లేదని, దీనితో మూడేళ్లకు ఒకసారి పెరగాల్సిన కార్మికుల జీతం ఆగిపోయిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించిన కొత్త వేతనాల పెంపైన ఏజెన్సీల మార్పుకు సంబంధం లేకుండా ఆసుపత్రి కార్మికులకు వర్తింపచేసి ఆదుకోవాలని కోరారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 650 పడకల ఆసుపత్రికి ప్రభుత్వాలు మతి ఉన్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బందిని మాత్రం కేవలం 453 పడకలకే గత నాలుగేళ్లుగా కొనసాగుతున్నారని దీని ఫలితంగా పెరుగుతున్న ఆస్పత్రి బెడ్స్,అదనపు కొత్త వార్డులతో తీవ్రమైన పనిభారం కార్మికులపై పడుతున్నదని అన్నారు. 650 పడకల సామర్థ్యం అనుగుణంగా మరో వంద మంది ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ సిబ్బందిని నియమించాలని కోరారు. ఈనెల చివరికొస్తున్న గత నెల జీతం పెండింగ్లో ఉన్నదని ఇలా అయితే ప్రభుత్వ లక్ష్యం దెబ్బ తినడమే కాకుండా ప్రభుత్వం పలచన అయ్యి ప్రమాదం ఉందని అన్నారు. కావున క్షేత్రస్థాయిలో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఏఐటీయూసీ యూనియన్ నాయకులు కార్మికులు మొగులన్న, చెన్నయ్య,రంగన్న, భీమన్న,గొండెలి యాదయ్య,శ్రీనివాస్, ప్రవీణ్,తిరుపతి, బాలరాజ్,మణ్యం, సత్యమ్మ,వరలక్ష్మి, చిట్టెమ్మ, చంద్రకళ, లక్ష్మి, నరసమ్మ,నిరీక్షణ,గీత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనమండలి మాజీ సభ్యులు బాలసానిలక్ష్మీనారాయణ ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవరావు, జిల్లా కె కె సీ అధ్యక్షులు విప్లవ కుమార్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ముందుగా రాహుల్ గాంధీ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాల ప్రజల మనోభావాల తెలుసుకొనేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో పాదయాత్ర చేసి బలంగా ప్రజలలోకి వెళ్లారని, మంచి నాయకత్వ పరిమగల నిస్వార్ధ రాజకీయ నాయకుడని కొనియాడుతూ ఆయన భవిష్యత్ లో మరెన్నో జన్మదినోత్సవములు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,కార్యదర్శులు మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, దామా స్వరూప,అధికార ప్రతినిధి బచ్చలకూర నాగరాజు,దేవత్ శంకర్ నాయక్, జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, కమతం రామకృష్ణ ,గద్దం వెంకటయ్య, ఏలూరి రవికుమార్,బీరెడ్డి రమేష్,ఫరీద్ ఖాద్రి,కిలారు వెంకటరమణ,వెంకట్రావు నాయక్, బండి నాగేశ్వరరావు, సాదే శంకర్, గాదర్బాబా,చంద్రిక,అన్నపూర్ణ,నీలవేణి, బలుసు లక్ష్మీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ మీద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు



**ఇబ్రహీంపట్నం,జూన్19(మీడియా టుడే)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పిఎసిఎస్సి చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు నూకం బాలరాజు,చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేస్తూ ధనవంతుల పిల్లలు ఎలాంటి స్కూళ్లలో చదువుకుంటున్నారో పేద పిల్లలు కూడ అలాంటి స్కూళ్లలో చదువుకోవాలని అంతర్జాతీయ ప్రమాణాలతో సకల వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించారు. మీకు నిజంగా అనుమానాలు ఉంటే స్కూల్ వద్దకు వెళ్లి అక్కడి పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయ బృందం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని స్థానికంగా గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నడూ స్కూళ్ల గురించి పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ కు నిర్ణయం తీసుకుంటే రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సహకారంతో స్కూల్ హెడ్ మాస్టర్ గిరిధర్ గౌడ్ అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రోద్బలంతో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి ఆరుట్లని ఎంపిక చేశారని అన్నారు .అన్ని సదుపాయాలు కాంట్రాక్టర్లు లేకుండా కేవలం కమిటీ ద్వారానే పనులు చేశారని అన్నారు .స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఖాతాలు తీసి అందులోనుండే కమిటీ ద్వారానే ఖర్చులు పెట్టారు .కమిటీలో ఉన్నవారు మీ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో రాజకీయాలు చేయొద్దనే ఉద్దేశంతో మేము ఏనాడూ అడగలేదని అన్నారు అవినీతి జరిగింది ఎక్కడో స్కూల్ లో పనులు చేయించింది ఎవరో అవినీతి పైసలను తిన్నది ఎవరో తెలపాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలుగా పనులు జరుగుతుంటే అడగకుండా సీఎం వచ్చిన తరువాత అవినీతి అంటున్నారంటే రాజకీయంగా మనుగడ కోల్పోతున్నామనే భయంతోనే అంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ సర్పంచ్ కి మెమోరాండం ఇవ్వడానికి అవకాశం కల్పించలేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు సర్పంచ్ ఇచ్చిన మెమోరాండం తీసుకొని ఆమె చెప్పిన మాటలను సావధానంగా వింటూ ఆమెను ప్రోత్సహించారని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయకుండా పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ ,మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్,శ్రీకాంత్, సలాం,ఇమ్రాన్, జగన్నాదం,సికిందర్ రెడ్డి, పరమేష్,చంద్రయ్య,సురేష్, రమణారెడ్డి, జంగయ్య గౌడ్ ,శివ,భాషయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐసిసి మాజీ అధ్యక్షుడు భావి భారత ప్రధాని ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మీడియా టుడే వలిగొండ : 19**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఏఐసిసి మాజీ అధ్యక్షులు బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా భారత్ జూడో యాత్రను చేపట్టాడు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభించి జమ్మూ కాశ్మీర్ వరకు 150 రోజులు 4080 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. సామాన్యుల సమస్యలపై పోరాడేందుకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అందించడం ముఖ్య లక్ష్యంగా భారత్ జోడో న్యాయ యాత్ర ను మణిపూర్ నుంచి ముంబై వరకు 15 రాష్ట్రాలు 110 జిల్లాలు 6713 కిలోమీటర్లు నిర్వహించారు. నియంతల వికృత పాలనలో నలిగిపోతున్న దేశ ప్రజల కోసం ఒక్కడే పోరాడుతున్న ప్రజా నాయకుడు దేశ ఐక్యత కోసం అడుగులు వేస్తున్న భావి భారత ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు తరపున 56వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి మాజీ ఎంపీపీ నూతిరమేష్ రాజ్ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉపసర్పంచ్ మలుగ మాధవి వేములకొండ సర్పంచ్ ఏర్పులవెంకటేశం డిసిసి కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ డిసిసి ఎగ్జిక్యూటివ్ మేంబర్ కుర్షిద్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం సత్తిరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి అనంతరెడ్డి తుమ్మల యుగంధర్ రెడ్డి పబ్బు సురేందర్ చిలుగూరి సత్తిరెడ్డి కాసుల వెంకన్న అయిటిపాముల రవి పల్సశీ సతీష్ గౌడ్ , ఉలిపే మల్లేశం, కొండూరు సాయి, ఎమ్మే మల్లేశం, ఉక్కుర్తి స్వామి, రేఖల ప్రభాకర్, బద్దం పవన్ కుమార్ రెడ్డి, మధు, మహమ్మద్ ఖాసిం, దండే మల్లికార్జున్, బండి నరసింహ, మలుగ నాగులు ఆదిమూలం సోమేశ్, బంగారు మహిపాల్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## 12 ఏళ్ల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం అంశంపై మహబూబ్ నగర్‌లో పిఐబి వార్తాలాప్ వర్క్ షాప్

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం: డి.పి ఆర్.ఓ పి.శ్రీనివాస్**

**కృత్రిమ మేధ యుగంలో వాస్తవ నిర్ధారణకు ప్రాధాన్యమివ్వాలని సూచన**







**మహబూబ్‌నగర్, జూన్,19: (మీడియా టుడే ప్రతినిధి)** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో విలేకరులు క్రియాశీలక పాత్ర పోషించాలని మహబూబ్‌నగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి (డి.పి.ఆర్.ఓ) పి. శ్రీనివాస్ అన్నారు. "12 ఏళ్ల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం' పేరిట దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఈ రోజు మహబూబ్‌నగర్‌లో ప్రత్యేక వార్తాలాప్ మీడియా వర్కుషాపును నిర్వహించింది. వర్కుషాపును డి.పి ఆర్.ఓ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కృత్రిమ మేధ, డిజిటల్ సమాచార యుగంలో వాస్తవ నిర్ధారణ, బాధ్యతాయుతమైన పాత్రికేయానికి ఉన్న ప్రాధాన్యం గురించి వివరిస్తూ, ప్రచురణకు ముందే సమాచారాన్ని సరిచూసుకోవాలని, నైతిక విలువలతో కూడిన రిపోర్టింగు ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడానికి తోడ్పడాలని విలేకరులను కోరారు. ఈ కార్యక్రమంలో పి ఐ.బిహైదరాబాద్ విభాగం మీడియా, కమ్యూనికేషన్ అధికారి శ్రీమతి వర్గంటి గాయత్రి మాట్లాడుతూ వార్తాలాప్ కార్యక్రమ విశిష్టత గురించి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు అందించడంలోని ప్రాధాన్యాన్ని ఆమె తెలియజేశారు. విశ్వసనీయ, పారదర్శక సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకూ, ప్రజలకూ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో పీఐబీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై ఈ వర్కుషాపులో ప్రముఖ పాత్రికేయులు శ్రీ ముద్దం నరసింహస్వామి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, పాలన సంస్కరణలపై ఆయన పాత్రికేయులకు సమగ్ర అవగాహనను అందించారు. డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్-చెకింగ్‌డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్-చెకింగ్, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడంపై ఫ్యాక్ట్ చెక్ శిక్షకురాలు శ్రీమతి బీఎన్ సత్యప్రియ అవగాహన కల్పించారు. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం, అసత్య కథనాలను గుర్తించడం, బాధ్యతాయుతమైన వార్తా నివేదనకు ఉత్తమ పద్ధతులను స్వీకరించడానికున్న ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ప్రభుత్వ విధానాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వాస్తవ నిర్ధారణ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, విశ్వసనీయతకు ప్రాధాన్యమివ్వాలని పాత్రికేయులకు సూచించారు. సుమారుగా 140 మంది జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వర్కుషాపులో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న జర్నలిస్టులు- జర్నలిజం, సమాచార ప్రసారం, డిజిటల్ మీడియా పద్ధతుల గురించి నిపుణులతో చర్చించారు. విలేకరుల సందేహాలకు నిపుణులు సమాధానాలిచ్చారు. వృత్తిపరమైన నైతిక విలువలనూ, వార్తలను అందించడంలో కచ్చితత్వాన్ని పాటిస్తూనే మారుతున్న పాత్రికేయ రంగానికి అనుగుణంగా సిద్ధం కావడంపై వారు పాత్రికేయులకు సూచనలు అందించారు. బాధ్యతాయుతమైన పాత్రికేయం, డిజిటల్ అక్షరాస్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని సమర్థంగా ప్రజలకు చేరవేయడానికి ఉన్న ప్రాధాన్యం గురించి ఈ కార్యక్రమం తెలియజేసింది. కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులను డీపీఆర్వో పీ శ్రీనివాస్ ప్రశంసిస్తూ... ప్రజలకు కచ్చితమైన, విశ్వసనీయమైన సమాచారాన్ని సకాలంలో అందించడంలో మీడియా పాత్రను బలోపేతం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వ్యాఖ్యానించారు.

# పల్లెటూరు నుండి పట్నం దాకా

**ప్రజలు నశించిపోతున్నారు అనే ఆవేదన - ప్రజల కొరకు ఏదైనా చేయాలనే తపన**

**ప్రజలతో ఎలా మమేకం అవ్వాలని ఆలోచన- తన ప్రయాణమే ఈ ఆలోచనకు ఒక లక్ష్యం**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి :** ఒక మారుమూల గ్రామంలో జన్మించిన ఒక వ్యక్తి , తన కుటుంబంలో అనేకమైన అలజడులు , కొన్ని పరిస్థితుల్లో సొంత వారిని కూడా కోల్పోయిన పరిస్థితులు , బయటవారిని రక్షించకపోయిన నా సొంత వారిని కూడా నేను రక్షించలేకపోతున్నానా అని ఆత్మలో ఒక ఆవేదన, సొంత గ్రామములో ప్రజల కుటుంబాలలో అనేకమైన అనారోగ్యాల పరిస్థితులను చూసి తట్టుకోలేని స్థితిగతులు , ఎన్నో కుటుంబాలలో ఎంతో మందిని కోల్పోతున్న పరిస్థితులను చూస్తూ ఏమీ చేయలేని నిరాశ నిస్పృహల మధ్యలో నివసిస్తున్న వ్యక్తి పల్లెటూరు నుండి పట్టణానికి బయలుదేరాడు , అతనే ప్రకృతి వైద్యులు డాక్టర్ పి సి.వి. స్వామి. ఎన్నో కష్టాల నుండి ఎన్నో శ్రమలలో నుండి బయటికి వచ్చి పట్టణానికి బయలుదేరి పట్టణంలో కూడా ఎవరో తెలియని పరిస్థితుల్లో పట్టణంలో కూడా ప్రజల కొరకు ఏమి సాధించాలని ఎన్నో సంవత్సరాలు కష్టపడిన వ్యక్తి డాక్టర్ స్వామి. యోగాలో, ప్రకృతి వైద్యములో అనేకమైన శ్రమలు అనేకమైన కష్టాలు అనేకమైన నిందలు భరించి అవమానాలను తట్టుకొని , ఈరోజు ప్రకృతికి వైద్యులుగా పేరు సంపాదించుకొని, పేరు సంపాదించుకోవడమే కాదు ప్రజల కొరకు , ప్రజల ప్రాణాలు నిలపాలని ఈ రోజున ప్రకృతి వైద్యములో పేరు తెచ్చుకొని హాస్పిటల్ ప్రారంభం చేసి నేటికీ సంవత్సరం ముగించుకుని రెండవ సంవత్సరములోని కి అడుగుపెడుతున్న సందర్భంగా డాక్టర్ స్వామి మాట్లాడుతూ... నా తల్లిదండ్రులు నన్ను కన్నది ఒక ఎత్తు అయితే, నా ఈ ప్రయాణానికి కృషి పట్టుదల నా భార్య విజయ అని అన్నారు. ప్రకృతి వైద్యం భగవంతుడు మనకిచ్చిన ఒక వరం, ఈ రోజున ఎంతోమంది ప్రకృతి వైద్యాన్ని అనుసరించి మంచి ఆరోగ్యాలు పొందుకుంటున్నారని డాక్టర్ స్వామి అన్నారు. ఈ సందర్భంలో తనను కన్న మాతృమూర్తిని ఘనంగా సన్మానించారు. ప్రజలందరూ కూడా ప్రకృతి వైద్యాన్ని అనుసరించి మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు.

# విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి

**ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

**జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా.. వినతిపత్రం సమర్పణ**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే .(జూన్ 19):**
జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ మాట్లాడుతూ,... జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ విద్యను వ్యాపారంగా మార్చేశాయని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

**బలవంతపు కొనుగోళ్లకు చెక్ పెట్టాలి:**
విద్యాసంస్థల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు, టైలు, బెల్టులు, షూస్, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని కోరారు.

**విద్యాహక్కు చట్టం అమలు చేయాలి:**
ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ,... ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల కొరత కారణంగా పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల ఫీజులు భరించలేక చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు శ్రీకాంత్, కృష్ణ, వంశీ, సాయి చరణ్, సాయి, ప్రవీణ్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన రాహుల్ గాంధీ..**

**-నేటి తరం యువతకు ఆదర్శప్రాయం -సర్పంచ్, గూగులోత్ శాంతి కిషన్ నాయక్.**

**బయ్యారం,,జూన్ 19.**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయం,సమ్మిళిత అభివృద్ధి విలువల పట్ల రాహుల్ గాంధీకి ఉన్న అంకితభావాన్ని అభిమానిస్తామన్నారు.ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో ధైర్యం,నిబద్ధత అవసరమైన ఈ కాలంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఆయన నిలబడుతున్నారని,దేశం కోసం అసాధారణ త్యాగాలు చేసిన కుటుంబ వారసత్వాన్ని రాహుల్ గాంధీ వినయంతో,అంకితభావంతో మనందరం ముందుకు తీసుకెళ్దామన్నారు.రాహుల్ గాంధీకి మంచి ఆరోగ్యం,ఆనందం,శక్తి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య బయ్యారం మాజీ ఎంపీపీ కిషన్ నాయక్,ములుకురి వీరారెడ్డి,కొండ్రెడ్డి సోమిరెడ్డి,నందగిరి భద్రయ్య,వార్డు సభ్యురాలు బానోత్ సునీత,ప్రమోద్ రెడ్డి,మండ రేణుక,తాటి జనార్ధన్, కంకటి నారాయణ,పులి మల్లయ్య,పందిరి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు, ప్రభుత్వం, అధికారిక గుర్తింపు కల్పించాలి

**బయ్యారం గాంధీ సెంటర్ లో - తెలంగాణ అమరవీరుల, స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన**

**తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ .. జిల్లా నాయకులు. డాక్టర్ డోలి సత్యనారాయణ**



**బయ్యారం జూన్ 19**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక సంవత్సరాల పాటు పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించి, గౌరవ పింఛన్ అందించాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు డాక్టర్ డోలి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం బయ్యారం, గాంధీ సెంటర్లో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పిల్లి సుధాకర్, మైసా శ్రీనివాస్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్షలు అనుభవించారని, పలువురు తమ ఉద్యోగాలు, విద్యావకాశాలు, ఆర్థిక స్థితిని త్యాగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తవుతున్నా ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమం విషయంలో సమగ్ర విధానం ఇంకా అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఝార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో రాష్ట్ర ఉద్యమకారులకు గౌరవ పింఛన్లు, గుర్తింపు పత్రాలు, కుటుంబ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈనెల 21వ తేదీన తెలంగాణ జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు మహబూబాబాద్ విచ్చేస్తున్న సందర్భంగా ఉదయం 10 గంటలకు ఆర్తి గార్డెన్లో జేఏసీ ఆధ్వర్యంలో సదస్సు ఉంటుందని, దీనికి తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారులందరూ కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీపిటిఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, అర్హులైన ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు గౌరవ పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని,ఉద్యమ సమయంలో మరణించిన అమరవీరుల కుటుంబాలకు అదనపు సంక్షేమ చర్యలు చేపట్టాలని, ఉద్యమకారుల పిల్లలకు విద్యా, ఉపాధి రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని,ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రతిబింబించే స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జేఏసీ నాయకులు పిల్లి సుధాకర్ ప్రసంగిస్తూ మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిందని గ్రామాలన్నీ ఉవ్వెత్తున ఉద్యమంలో పాల్గొన్నాయని అనేకమంది రాష్ట్రం సాధించే వరకు ఉద్యమాలు నిర్వహించి నిర్బంధాలు అనుభవించారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి తగిన గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశానికి ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల తెలంగాణ జేఏసీ కన్వీనర్ గౌని ఐలయ్య నాయకులు ,రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం,నాయిని శ్రీనివాస్ రెడ్డి, అడిదల వీరభద్రం, జానీ మియా, దస్తగిరి, యాకయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్టీ, ఎస్టీఎల్ఎస్ పోస్టుల తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల

**. అభ్యంతరాలు, పెండింగ్ పత్రాల సమర్పణకు అవకాశం: డా. సీ. ఉమాగౌరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 19):**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ల్యాబొరేటరీ టెక్నీషియన్ (ఎల్టీ), సీనియర్ ట్యూబర్క్యులోసిస్ ల్యాబొరేటరీ సూపర్వైజర్ (ఎస్టీఎల్ఎస్) పోస్టుల నియామకాలకు సంబంధించిన తాత్కాలిక ఎంపిక జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారిక వెబ్సైట్లో ప్రచురించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సి. ఉమాగౌరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల స్థితిని పరిశీలించడంతో పాటు జాబితాలోని 'రిమార్క్స్' కాలమ్లో పేర్కొన్న లోపాలు, పెండింగ్ పత్రాలను గమనించాలని సూచించారు.

**గడువులోగా పత్రాలు సమర్పించాలి:**
ఏవైనా అభ్యంతరాలు ఉన్నా లేదా అదనపు, పెండింగ్ పత్రాలు సమర్పించాల్సి ఉన్నా సంబంధిత అభ్యర్థులు శనివారం, సోమవారం, మంగళవారం రోజులలో కార్యాలయ వేళల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో తమ అభ్యంతరాలు, సంబంధిత పత్రాలను సమర్పించాలని కోరారు. నిర్దేశించిన గడువు అనంతరం అందిన అభ్యంతరాలు లేదా పత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని డా. సి. ఉమాగౌరి స్పష్టం చేశారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించారు.

# మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి సేవలు అభినందనీయం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి విద్యా రంగ అభివృద్ధికి, అకాడమిక్ అంశాలకు మరియు జిల్లాలోని వివిధ విద్యా సంబంధిత సమస్యల పరిష్కారానికి చూపుతున్న ప్రత్యేక చొరవ, అంకితభావం మరియు సమర్థవంతమైన నిర్వహణకు విస్తృత స్థాయిలో ప్రశంసలు లభిస్తున్నాయి.జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు సంబంధించిన అంశాలపై ఆమె తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి.మహబూబ్నగర్ జిల్లాకు విజయ కుమారి వంటి సమర్థవంతమైన డీఈవో ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని పాఠశాలల యాజమాన్యాలు సంతోషం వ్యక్తంచేశారు.ఆమె పర్యవేక్షణ మరియు నాయకత్వంలో మహబూబ్నగర్ జిల్లా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆల్ ఇండియా మైనార్టీ స్టూడెంట్స్ కౌన్సిల్ ఆశాభావం వ్యక్తపరిచారు.

# బైకుపై ఉమ్లింగ్ ల పాస్ కొండలపై సాహస యాత్ర చేసి గిన్నిస్ బుక్ అవార్డు నందుకున్న పైల్ల భాషా

**గిన్నిస్ బుక్ రికార్డు అందుకున్న వలిగొండ యువకుడు : పైళ్ళ భాష**

**మీడియా టుడే వలిగొండ జూన్ : 19**



జమ్మూ కాశ్మీర్ సమీపంలోని లడ్డాక్ వద్ద ఉన్నటువంటి పాస్ మంచు కొండలపై వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన పైళ్ళ భాష సాహస యాత్ర చేశారు. సముద్ర మట్టానికి దాదాపుగా 6 000 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ కొండపైకి బైక్ పైన వెళ్లి తన సాహసాన్ని ప్రదర్శించారు. వలిగొండ నుండి లడ్డాక్ వరకు మోటార్ సైకిల్ పై వెళ్లి అక్కడ ఉన్నటువంటి కొండలపైన చల్లటి మంచు గడ్డల్లో బైక్ పై వెళ్లి రికార్డు సృష్టించారు. విజయవంతంగా కొండపైకి ఎక్కి సాహస యాత్ర చేయడంతో బార్డర్స్ ఆఫ్ రోడ్స్ ఆర్గనైజేషన్ వారు గిన్నిస్ బుక్ అవార్డు సర్టిఫికెట్ ను పైళ్ళ భాషకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కోదాడ, జూన్ 19 (మీడియా టుడే)-:**
విద్యుత్ సరఫరా లో నేడు అంతరాయం ఉందని ఏఈ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధి లోని అత్యవసర మరమత్తుల కారణంగా లైన్ మీద ఉన్న చెట్లను తొలగించుట కోసం మరియు అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కోదాడ పట్టణంలోని 1 మరియు 11 తమ్మర ఇండస్ట్రియల్ ఫీడర్స్ విద్యుత్ అంతరాయం ఉండును సమయము ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని భవాని నగర్, గోపిరెడ్డి నగర్, బ్రాహ్మణ కాలనీ, తమ్మర, విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని.

# బంగారం అమ్మిస్తామని నమ్మించి ఉదయించిన దుండగులు

**అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పట్టణ పోలీసులు**



**జగిత్యాల మీడియా టుడే జూన్ 19**
కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామానికి చెందిన గండి లలిత వంశీ, వయసు నివాసం: తాండ్రయల గ్రామానికి చెందిన ఆమె తన కుమారుడు అనారోగ్యం పాలవడంతో పట్టణంలోనీ జంబిగద్దె సమీపంలోని మహదేవ హాస్పిటల్ కు వచ్చి వైద్యం చేయించుకుని హాస్పిటల్ బిల్ కట్టడానికి డబ్బులు లేనందున ఆమె యొక్క మెడలో ఉన్న బంగారు పుస్తెలు మరియు గుండ్లు అమ్ముదామని అనుకుంటుండగా అట్టి విషయాన్ని గమనించిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె ను బంగారం అమ్మి డబ్బులు తీసుకొస్తామని నమ్మించి బంగారం తీసుకొని పారిపోయినారు.. మోసపోయానని గ్రహించిన బాధితురాలు ఇట్టి విషయాన్ని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పట్టణ ఎస్సై ఎం. సుప్రియ దర్యాప్తు చేపట్టి ఈ రోజుసాయంత్రం ఐదు గంటల సమయంలో కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారని సమాచారం మేరకు జగిత్యాల పట్టణ ఎస్సై ఎం .సుప్రియ, కానిస్టేబుల్స్ జీవన్ మరియు చంద్రశేఖర్ లు వారిని పట్టుకుని ఇద్దరి పంచుల సమక్షంలో విచారించగా నిందితులు నేరం ఒప్పుకున్నారు 1)కత్తెరపాక దేవేందర్ తండ్రి : నరసయ్య ,49 సంవత్సరాలు , నివాసం: షాత్రాజ్ పల్లి గ్రామం, వేములవాడ మండలం, సిరిసిల్ల జిల్లా మరియు 2)నంద్యాల తిరుపతిరావు తండ్రి: భూపతిరావు, 48 సంవత్సరాలు, నివాసం: మల్లాపూర్ గ్రామం ,గంగాధర మండలం, కరీంనగర్ జిల్లా పంచుల సమక్షంలో అట్టి దొంగల వద్ద నుండి బంగారం స్వాధీన పరుచుకుని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలియపరిచారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103